

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 342 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 08, నవంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





సకాలంలో పేదల కందని ప్రభుత్వ పథకాలు

మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి

పేదలను వేధిస్తున్న ప్రభుత్వ అధికారులు

ఏ ప్రభుత్వ శాఖలోనైనా పైకంపెట్టంది పని కావడం లేదు

పేదల బతుకులు బాగుపడడం కన్నా లోతైన స్థాయికి దిగజారిపోతున్నాయి

ప్రజలు వాళ్ల జీవితాలను పణంగా పెట్టుకొని బ్రతుకుతున్నారు

ప్రజలు వేదన పడుతున్నారు పేదలు మదన పడుతున్నారు

ప్రతిదీ పైసతో ముడిపడి ఉంటే ప్రభుత్వాలు ఉండేందుకు : డాక్టర్ బరిగెల శివ




# దూర దృష్టి..

# దారిచూపదాయె !

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రభుత్వ కార్యాలయాలలో ఏ పని జరగాలన్న పైస ప్రభావం లేనిది జరగడంలేదని డాక్టర్ బరిగెల శివ అన్నారు. చాలా చోట్ల జరుగుతున్న పరిణామాల దృష్ట్యా నిగూఢమైన విషయాలను వెలుగులోనికి తెచ్చారు.మధ్యతరగతి కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులు భయపడేది మృత్యువుకేనని ఎందుకంటే వాళ్లు చేసుకున్న అప్పులు తీర్చకుండా పోతే కుటుంబాలు ఎక్కడ రోడ్డున పడతాయోనని ఆందోళన పడుతుంటారని అన్నారు.ప్రభుత్వాలు సకాలంలో ఉద్యోగాలు కల్పిస్తే సాధారణ మధ్యతరగతి సామాన్య పేద కుటుంబాలకు ఆసరా లభిస్తుంది అన్నారు.ఇండ్లు కూలిపోయిన ప్రజలకు పెద్దదిక్కుగా ఉండాల్సిన నాయకులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు,ప్రభుత్వాలు పత్తాకు కూడా కనబడడం లేదన్నారు.కూల్చివేయబడ్డ ఇండ్లతో తలవాల్చుకోలేక నానా తంటాలు పడుతున్న ప్రజలను పట్టించుకోకపోతే ప్రభుత్వాలు ఉండేందుకు అన్నారు.ఇల్లు కోల్పోయిన ప్రజలు ఎక్కడ తలదాల్చుకోవాలో తెలియక ప్రభుత్వాలు సహాయం చేస్తామని ఆత్రుతంగా ఎదురుచూస్తున్నారని అన్నారు.ప్రజల బాధలను ఏమాత్రం పట్టించుకోలేని ప్రభుత్వ నాయకులను చూస్తుంటే ఇలాంటి వాళ్లనా మనం గెలిపించుకున్నదని ప్రజలు లోలోపన మదన పడుతున్నారని అన్నారు.ఎక్కువ అవినీతికి పాల్పడుతున్నది రాజకీయ నాయకులేనని పైస సంపాదన వ్యాపారాలపై ఉన్న శ్రద్ధ ప్రజాసేవపై లేకపోవడమే దానికి కారణమన్నారు.ప్రజలను పట్టించుకోకుండా పక్కన పెడుతున్నారు దేనికోసం అంటూ సూటిగా అడిగారు.ప్రజాసేవకు వినియోగించాల్సిన సొమ్మును ప్రభుత్వ కార్యక్రమాల కోసం విచ్చలవిడిగా ఖర్చు చేస్తుండడం ప్రభుత్వ ఖజానాలను నిరుపయోగంగా వాడుకోవడమే అన్నారు.తెలుగు రాష్ట్రాల్లో జోరందుకుంటున్న కాంట్రాక్టు పనుల లొల్లిలను చూస్తుంటే ప్రభుత్వాలు ఎవరి కోసం పని



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

చేస్తున్నాయో పొంతన పడటం లేదన్నారు.గల్లీ గల్లీనా గుంతల రోడ్డులే తప్ప ప్రజల బాగోగులు ప్రజాప్రతినిధులకు పట్టకుండా పోతున్నాయని సూటిగా ప్రశ్నించారు.డబ్బులు పెట్టుకోలేని ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ జల్లెడ పట్టేలా తిరిగిన పనులు జరగడం లేదన్నారు.పేదలకు కట్టిస్తున్న ఇందిరమ్మ ఇండ్లలో ఎక్కడలేని జాప్యాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు.అధికార యంత్రాంగం ఎవరి ప్రోద్బలంతో నడుస్తుందో ఎవరికీ తెలియడం లేదన్నారు.సంక్షేమ పథకాలు అడుగుతున్న ప్రజల్ని సంపుకు తింటున్నారని అన్నారు.ప్రజాసేవను తీవ్రంగా దూరం పెడుతున్నారు తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు.ప్రజలు ప్రజాప్రతినిధులకు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.లక్షల కోట్ల ఆర్థిక బడ్జెట్ ఎటు పోతుందో ఎవరూ చెప్పడం లేదన్నారు. ఇరు రాష్ట్రాల మంత్రులు ఇన్చార్జులుగా వ్యవహరిస్తున్న ప్రతి జిల్లాలో ప్రజాసేవ పూర్తిగా క్షణిస్తుందని రాజకీయ అధికార దుర్బుద్ధి ఎక్కువగా పెరిగిపోతుందని విమర్శించారు.ఇరు రాష్ట్రాల్లో మూల మూలన పేదరికం అనే దరిద్రం దాపరిస్తుందని అన్నారు.దేశంలో

- మిగతా 2లో..

## ప్రైవేట్ విద్యాసంస్థల తాట తీస్తా

విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటారా

బంద్ పెట్టి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తానంటే ఎలా

విద్యార్థుల అకడమిక్ ఇయర్ లాస్‌కు ఎవరు బాధ్యులు

ఫీజులు ఇష్టానుసారం పెంచి రియంబర్స్‌మెంట్‌పై ఒత్తిడి

రాజకీయ పార్టీల ఉచ్చులో పడి బెదిరిస్తే ఊరుకునేది లేదు

ప్రైవేట్ విద్యాసంస్థల తీరుపై సిఎం రేవంత్ ఘాటు హెచ్చరికలు



6

## ఫీజు రియంబర్స్‌మెంట్ ఎత్తేసే కుట్ర

రేవంత్ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం

బకాయిలు చెల్లించకుంటే చదువెలా సాగిస్తారు

ప్రైవేట్ కాలేజీలకు మా మద్దతు కొనసాగిస్తాం

కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి

3



## వందేమాతరంతో ఆత్మవిశ్వాసం

6

అది భవిష్యత్‌కు సరికొత్త భరోసా

వందేమాతరం 150వ స్మారకోత్సవంలో ప్రధాని మోదీ



## నాచారం పరిధిలో అక్రమ నిర్మాణం.. అధికారుల మౌనం ప్రశ్నార్థకం!

హైదరాబాదు (జై భీమ్ న్యూస్)

హైదరాబాదులోని నాచారం పరిధిలో అనుమతులు లేకుండా ఒక భారీ నిర్మాణం జరుగుతోంది. అయితే ఈ అక్రమ నిర్మాణంపై సంబంధిత అధికారులు కళ్లుమూసుకొని చూస్తుండటం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారి తీసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం,జిహెచ్ఎంసి అనుమతి లేకుండా ఈ



నిర్మాణం కొనసాగుతున్నది. పనులు వేగంగా జరుగుతున్నప్పటికీ, ఎవరూ ఆపే ప్రయత్నం చేయకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. "సాధారణ ప్రజలు ఒక గది కట్టినా జిహెచ్ఎంసి అధికారులు వెంటనే నోటీసులు జారీ చేస్తారు. కానీ ఇక్కడ పెద్ద స్థాయిలో నిర్మాణం జరుగుతుంటే ఎవరూ స్పందించకపోవడం ఎందుకు?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల అనుమానం ప్రకారం, ఈ పనులు అధికారుల సహకారంతో లేదా ప్రభావశీలుల మద్దతుతో జరుగుతున్నాయన్న వాదన బలపడుతోంది. ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతూ, "ఇలాంటి అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలి. నాచారం ప్రాంతంలో జరుగుతున్న ఈ అవకతవకలపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా


# దూర దృష్టి "దారి"చూపదాయె

మొదటి పేజీ తరువాయి

మాదిరిగానే అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రజలను వేధించడానికి ప్రత్యేక సమయం పెట్టుకుంటున్నట్లుగా ప్రభుత్వాల పాలనను ఉంటున్నాయన్నారు.ఆకలి బాధలకు పస్తులుంటున్న కుటుంబాలు లెక్కలేవన్నారు.జీవితాలపై విరక్తి పుట్టి ప్రాణాలు పోగొట్టుకుంటున్న పేద కుటుంబాల సంఖ్య కూడా లెక్కలేకుండా పోతుందన్నారు.ప్రజలు వేదన పడుతున్న ప్రజా ప్రతినిధులు పట్టించుకోక పోవడంతో అల్లాడుతున్నారని అన్నారు.ప్రజల ఓపికను పరీక్షిస్తూ పగబడుతున్న ప్రజాప్రతినిధులను ప్రజలే నిలదీయాలని పిలుపునిచ్చారు.ప్రజాసేవకు కట్టుబడి ఉండాల్సిన ప్రజాప్రతినిధులు పైస సంపాదన కలిగిన పనులకు మాత్రమే ప్రాధాన్యతనిస్తున్నారు తప్ప పేదలకు సేవ చేయాలని కనీస నిజాయితీని మర్చిపోతున్నారన్నారు.ఐదు సంవత్సరాల పదవి కాలం కోసం ఎక్కడలేని దిక్కుమాలిన రాజకీయాలకు పాల్పడుతున్న రాజకీయ నాయకులు ప్రజల జీవితాలను బాగుపరుస్తారని అనుకోవడం ముమ్మాటికి పచ్చి అబద్ధం అన్నారు. ఇంచుమించు రెండు సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వ సేవలు ప్రజల అభివృద్ధి పత్తాకు కూడా కానరావడం లేదన్నారు.ప్రజాప్రతినిధులు నాయకుల అంకితభావం పూర్తిగా దెబ్బతింటుందని గతంలో మంత్రులు ఇప్పుడు ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు అంతా ఏకమై హైదరాబాదుకి పరిమితమవుతున్నారని వాళ్ల ఆలోచన విధానం హైదరాబాద్ చుట్టూ జరుగుతున్న వ్యాపారాల మీద ఉంది తప్ప సొంత నియోజకవర్గాలను సంతకోదిలేసి పట్నం చుట్టూ గాలి తిరుగుడు తిరుగుతు న్నట్లుగా ఉందన్నారు.ప్రజా ప్రతినిధులు అందరూ ఒక్కసారిగా ప్రజాసేవలను మానేస్తే ప్రజలు దుర్బల పరిస్థితులను ఎలా ఎదుర్కొంటారో చెప్పాలన్నారు.ఇకపై ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ పెద్దలు ప్రభుత్వ శాఖల అధికారులు దూర దృష్టితో పనిచేస్తున్నాం ప్రజలకు మేలు చేస్తాం అనే పదాలను వాడకూడదని హితవు పలికారు.మనస్సాక్షిని చంపుకొని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండకుండా సాధారణమైన ప్రజలను సామాన్యమైన ప్రజలను భయంకరమైన ఇబ్బందుల గురి చేస్తూ వేధిస్తున్నారు జాగ్రత్త అంటూ హెచ్చరించారు.చాతనైతే సేవ చేయండి లేదంటే గమ్మున ఉండండి గాని ప్రజల జీవితాలను నాశనం చేయకండంటూ తెలిపారు.

# హన్మకొండలో విషాదం..

**అర్హత జాబితాలో పేరు లేక మనస్థాపంతో మహిళ మృతి**

**హన్మకొండ (జైభీమ్ న్యూస్)**

హన్మకొండ నగరంలోని అంబేద్కర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో మానవత్వాన్ని కలచివేసిన ఘటన చోటుచేసుకుంది. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఇటీవల ప్రారంభించిన నూతన డబుల్ బెడ్‌రూమ్ గృహాల పంపిణీ కార్యక్రమం అనంతరం చోటుచేసుకున్న అవకతవకలు ఓ పేద మహిళ ప్రాణాన్ని బలితీసుకున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. హన్మకొండ బాలసముద్ర పరిధిలోని అంబేద్కర్ నగర్ బస్తీలో గత మూడు దశాబ్దాలుగా గుడిసెల్లో నివసిస్తూ కష్టజీవితం గడుపుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం కలల ఇల్లు చూపింది. అయితే, నూతనంగా కేటాయించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల అర్హత జాబితాలో స్థానిక నివాసి మామిడిపల్లి రజిత (భర్త సదానందం) పేరు లేకపోవడం ఆమెను తీవ్ర నిరాశకు గురిచేసింది. తన పేరు జాబితాలో లేకపోవడం,అధికారుల నిర్లక్ష్యం, సమాన హక్కులు దక్కలేదనే బాధతో రజిత తీవ్ర మనోవేదనకు లోనయ్యారు. కొద్ది రోజులుగా మానసికంగా కుంగిపోయిన ఆమె ఆరోగ్యం క్రమంగా క్షీణించింది. చివరకు ఆ ఆవేదననే ఆమెను మృత్యువువైపు నడిపించింది. రజిత మరణ వార్తతో అంబేద్కర్ నగర్ బస్తీ మొత్తం విషాదంలో మునిగిపోయింది. బంధుమిత్రులు, స్థానికులు కన్నీరుమున్నీరయ్యారు. "అర్హులైన పేదలకు ఇళ్లు ఇవ్వకుండా, అవకతవకలతో ఇళ్లను పంపిణీ చేయడం వల్లే ఈ మృత్యువుకు కారణం" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఈ ఘటనపై విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# సిపి కార్యాలయంలో వందేమాతరం గీతాన్ని ఆలపించిన పోలీసు అధికారులు సిబ్బంది



వందే మాతరం జాతీయ గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అధికారులు సిబ్బంది వందే మాతరం గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమం అడిషనల్ డిసిపి లు రవి, ప్రభాకర్ రావు, శ్రీనివాస్ తో పాటు ఏసీపీలు ఆర్. ఐలు, ఇన్స్ స్పెక్టర్లు ఇతర పరిపాలన, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అన్నారంషరీఫ్ దర్గాలో అక్రమాలు..!

# భక్తులపై నిలువు దోపిడీ..




**హలాల్,తావీదులు, వెంట్రుకల దందా,వాహన పూజల పేరుతో ఆదాయం కొంతమందికే..!**

**వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ కళ్ళముందే జరుగుతున్న లూటీపై భక్తుల ఆగ్రహం**

**పర్వతగిరి(జై భీమ్ న్యూస్)**

పర్వతగిరి మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రం హజ్రత్ సయ్యద్ యాకూబ్ షావలి అన్నారంషరీఫ్ దర్గా పరిధిలో దశాబ్దాలుగా కొనసాగుతున్న అక్రమాలు మళ్లీ చర్చనీయాంశంగా మారాయి. అధికారిక టెండర్ పొందిన వారు కంటే, దర్గాలో పాగా వేసి ఉన్న కొందరు పెద్దలు అన్ని ఆదాయ మార్గాలను స్వాధీనం చేసుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**హలాల్‌లో హలాల్.. డబ్బుల దోపిడీ..**

కోళ్ళు, మేకల హలాల్ ప్రదేశంలో అఫీషియల్ టికెట్ రేట్లు కోడికి ?40, మేకకు ?150గా నిర్ణయించినప్పటికీ, హలాల్ చేసే వ్యక్తి మరో ?30%–?%100 ముక్కుపిండి పేరుతో వసూలు చేస్తున్నాడు. ప్రశ్నిస్తే "ఇలా ఎన్నాళ్లుగానో జరుగుతుంది" అని సమాధానం. అదే ప్రదేశంలో కొంతమంది ఒక్క మేకకు వేలల్లో వసూలు చేస్తూ భక్తులను దోచుకుంటున్నారు. ఇది వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్‌కు తెలియదా? లేక తెలియనట్టే నటిస్తున్నారా? అని భక్తులు ప్రశ్నిస్తున్నారు.

**తల వెంట్రుకల దందా కూడా..!..**

దేవుడికి సమర్పించిన భక్తుల వెంట్రుకలను చెక్కుచెదరకుండా సేకరించి అమ్మకం ద్వారా లక్షల్లో సంపాదన జరుగుతోందని ప్రచారం. ఈ వ్యవహారం టెండర్ పరిధిలో లేకపోయినా, దర్గా సిబ్బందే ఈ వ్యాపారం నడుపుతున్నారని అన్నారంలో గుసగుస. ఈ విషయమై వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్‌ను సంప్రదించినా సమాచారం ఇవ్వడంలేదని సమాచారం.

**చిన్న దర్గాల ఆదాయం ఎటు పోతుంది?**

ప్రధాన దర్గాతో పాటు ఉన్న ఐదు చిన్న దర్గాల హుండీలు, తావీదుల ద్వారా వచ్చే ఆదాయం కొంతమంది చేతుల్లోనే నిలుస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. తావీదులు ఉచితంగా ఇవ్వాల్సి ఉండగా, ?150 నుండి ?200 వరకు వసూలు చేస్తూ భక్తుల భక్తిని వ్యాపారంగా మార్చేశారు.

**వాహన పూజల పేరుతో చార్జీల వసూలు..**

ప్రతి శుక్రవారం వందలాది వాహనాలు బాబా సన్నిధికి వస్తాయి. కానీ టికెట్ తో సంబంధంలేకుండా అదనపు చార్జీలు వసూలు చేస్తూ భక్తులను దోచుకుంటున్నారు.

"టికెట్ ఉన్నా దోపిడీ చేస్తే దాని అర్థమేంటి?" అంటూ భక్తుల ఆగ్రహం వెల్లువెత్తుతోంది.

**వక్ఫ్ బోర్డు నిర్లక్ష్యం.. భక్తుల ఆగ్రహం..**

స్థానికులు చెబుతున్నది ఒక్కటే ం 25 ఏళ్లుగా అదే సిబ్బంది, అదే దర్గా, అదే దోపిడీ. ఇంత జరుగుతుంటే కూడా వక్ఫ్ బోర్డు సీఈఓ, జిల్లా అధికారులు, చైర్మన్ ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ప్రజల డిమాండ్ ఈ సిబ్బందిని ఇతర జిల్లాలకు బదిలీ చేయాలని, దోపిడీకి చెక్ పెట్టాలని అన్నారం. షరీఫ్ భక్తులు, గ్రామ ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. "దర్గా పవిత్రతను కాపాడండి, భక్తుల భక్తిని వ్యాపారంగా మార్చేవారిని కఠినంగా శిక్షించండి."



# రాష్ట్రంలో రూ.1,01,899 కోట్ల పెట్టుబడులు

## ముందుకు వచ్చిన వివిధ సంస్థలు

## రూ.5,942 కోట్లతో నెల్లూరు జిల్లాలో సౌరయూనిట్

## పెట్టుబడులు ప్రోత్సాహక మండలి ఆమోదం

**అమరావతి,నవంబరు7(జై భీమ్ న్యూస్) :**

ఎపి ముఖచిత్రం మారబోతోంది. వవిధ సంస్థలు పెద్ద ఎత్తు పెట్టుబుడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. సిఐఐ సదస్సుకు ముందే పలు సంస్థలు ఎపిలో పెట్టుబడులకు ఆమోదం తెలిపాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో రూ. 1,01,899 కోట్ల పెట్టుబడులకు రాష్ట్ర పెట్టుబడులు ప్రోత్సాహక మండలి ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా 85,870 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం 12వ ఎస్ఐపీబీ సమావేశమైంది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో క్లస్టర్ వారీగా పారిశ్రామికాభివృద్ధి చేపడతామని తెలిపారు. మూడు మెగా సిటీలు, 15 ఇండస్ట్రియల్ జోన్లను అభివృద్ధి చేస్తామన్నారు. పెట్టుబడుల సదస్సు కంటే ముందే వివిధ పరిశ్రమలకు శంకుస్థాపన చేస్తామన్నారు. ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన పెట్టుబడుల వివరాలు ఇలా ఉన్నాయి. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్స్ లిమిటెడ్ రూ. 202 కోట్లు పెట్టే పెట్టుబడులతో 436 మందికి ఉద్యోగాలు దక్కుతాయని అంచనా వేస్తున్నారు. ఎపిటోమ్ కాంపోనెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 700 కోట్లు, ఎన్‌పీఎస్‌పీఎల్ అడ్వాన్స్ మెటీరియల్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 2,081 కోట్లు, క్రయాన్ టెక్నాలజీ లిమిటెడ్ –రూ. 1,154 కోట్లు, ఎస్‌సీఐపీ వెంచర్స్ ఎల్ఎల్పీ – రూ. 550 కోట్లు, ఇండిచిప్ సెమీ కండక్టర్స్ లిమిటెడ్ – రూ. 22,976 కోట్లు, ఫ్లూయింట్‌గ్రిడ్ లిమిటెడ్ – రూ. 150 కోట్లు, మథర్సన్ టెక్నాలజీ సర్వీస్ లిమిటెడ్ – రూ. 110 కోట్లు, క్వార్బ్ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ – రూ. 115 కోట్లు, రహేజా కార్ప్ రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ – రూ. 2,172 కోట్లు, విశాఖ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ – రూ. 2,200 కోట్లు, ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ – రూ. 119 కోట్లు, సీల్ సోలార్ పీ12 ప్రైవేట్ లిమిటెడ్ – రూ. 1728 కోట్లు పెట్టుబడులకు సిద్ధపడ్డాయి. అలాగే నవయుగ ఇంజినీరింగ్ కంపెనీ లిమిటెడ్ – రూ. 7,972 కోట్లు, మైరా బే వ్యూ రిసార్ట్స్ – రూ. 157 కోట్లు, విశ్వనాథ్ స్పోర్ట్స్ అండ్ కన్వెన్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ – రూ. 51 కోట్లు, సుగ్నా స్పాంజ్ అండ్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ – రూ. 1247 కోట్లు, సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్ – రూ. 8570 కోట్లు, వాల్టన్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 1682 కోట్లు, ఏఎమ్‌జీ మెటల్స్ అండ్ మెటీరియల్స్ లిమిటెడ్ – రూ. 44,000 కోట్లు, వాసంగ్ ఎంటర్ ప్రైజెస్ – రూ. 898 కోట్లు, బిర్లా లిమిటెడ్ – రూ. 240 కోట్లు, సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ – రూ. 1,090 కోట్లు, భారత్ డైనమిక్స్ – రూ. 489 కోట్లు, శ్రీవేదా ఇన్నోవేషన్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ – రూ. 12 కోట్లు పెట్టుబడులకు అంగీకరించాయి. మరోవైపు ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థ ఏపీలో రూ. 5,942 కోట్ల పెట్టుబడితో నెల్లూరు జిల్లా నాయుడుపేటలో సౌర యూనిట్‌ను ప్రారంభించబోతున్నట్లు మంత్రి నారాలోకేశ్ తెలిపారు. ఈ ప్రాజెక్టు వల్ల సుమారు 3,500 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. సౌరశక్తి ప్రాజెక్టు కోసం ఏపీఐఐపీ ద్వారా 269 ఎకరాలు కేటాయించామన్నారు. దేశంలోనే రెండో అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ సోలార్ సెల్ ప్రాజెక్టు ఏపీకి రానున్నట్లు చెప్పారు.

# వందేమాతరంతో ఆత్మవిశ్వాసం

**అది భవిష్యత్‌కు సరికొత్త భరోసా**


**వందేమాతరం 150వ స్మారకోత్సవంలో ప్రధాని మోదీ**




**హైదరాబాద్,నవంబరు7(జై భీమ్ న్యూస్):**

వందేమాతరం శబ్దం విన్నంతనే మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని ప్రధాని మోడీ అన్నారు. భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుందన్నారు. శుక్రవారం దిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో వందేమాతరం 150వ స్మారకోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోదీ మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గేయాన్ని నవంబరు 7, 1875న బంకించంద్ర ఛటర్జీ రచించారు. ఈ గేయం.. తొలిసారి ఛటర్జీ రాసిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది. వందేమాతరం గేయం ఒక స్వప్నం, ఒక సంకల్పం, ఒక మంత్రం అని ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. అది దేశమాత ఆరాధన, సాధన అని పేర్కొన్నారు. ఈ గేయం మనందరినీ పురాణ ఇతిహాసాల్లోకి తీసుకెళ్తుందని చెప్పారు. ఈ సామూహిక గేయాలాపన అద్భుత అనుభవం. ఒకే లయ, స్వరం, భావంతో గేయాలాపన హృదయాన్ని స్పందింపజేస్తుందని ప్రధాని అన్నారు. వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలు నిర్వహించుకుంటున్నామని, ఇవి దేశ ప్రజలకు ప్రేరణనిస్తాయని మోదీ అన్నారు. వందేమాతరం స్మారక స్టాంపు, నాణెం విడుదల చేశాం. ప్రతి గీతానికి ఒక మూలభావం, సందేశం ఉంటుంది. మన వందేమాతరం మూలభావం భారత్, మా భారతి అని పేర్కొన్నారు. ఇది దేశానికి ఒక ప్రార్థన లాంటిదన్నారు.. ఇది మనల్ని చరిత్రలోకి తీసుకెళుతుంది. ఇది మన భవిష్యత్తుకు ధైర్యాన్ని ఇస్తుంది. భారతీయులు సాధించలేని సంకల్పం లేదు. సాధించలేని లక్ష్యం లేదని మోడీ పేర్కొన్నారు. నవంబర్ 7 అనేది ఒక చారిత్రాత్మక రోజు అని.. వందేమాతరం ఆవిర్భవించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఘనంగా వేడుకలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కోట్లాది మంది భారతీయుల్లో కొత్త శక్తిని ఉత్పత్తి చేస్తుందని చెప్పారు. వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి పౌరుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఇక 1950లో భారతదేశం గణతంత్ర దేశంగా ఆవిర్భవించిన సందర్భంగా ఈ వందేమాతరం గేయాన్ని జాతీయ గేయంగా గుర్తించారు. ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వం ఈ 2025 సంవత్సరాన్ని 150 ఏళ్ల 'వందే మాతరం'గా పరిగణించింది. ఈ రోజు నుంచి వచ్చే ఏడాది 2026, నవంబర్ 7 వరకు దేశవ్యాప్తంగా వందేమాతరం జాతీయ గేయం సంస్మరణోత్సవాలను జరపాలని నిర్ణయించింది.

# కళాతపస్విని గౌరవించుకోవాలి






**డాక్టర్ పెద్దీటి యోహాను చరిత్రకారులు**
**పద్మభూషణ్ మహాకవి గుర్రం జాషువా ఆశయాలను కొనసాగిస్తున్నారు**
**అంతర్జాతీయ ఆమోదం పొందిన సంస్థను నడిపిస్తున్నారు**
**కవులను కళాకారులను సేవకులను జర్నలిస్టులను గుర్తిస్తున్నారు**
**38 సంవత్సరాలుగా ఐఎస్ఓ సంస్థ పనిచేస్తూనే ఉంది**
**విశ్వవిద్యాలయాలు చేయలేని సేవను డాక్టర్ పెద్దీటి యోహాను చేసి నిరూపిస్తున్నారు**
**డాక్టర్ పెద్దీటి యోహానుపై కక్ష సాధింపులు సరికావు**
**కొత్త సంస్థలు వందల కొద్ది పుట్టుకొస్తున్నాయి**

**తెనాలి జై భీమ్ న్యూస్:-**

విశ్వ కళాతపస్వి పద్మభూషణ్ గుర్రం జాషువా పేరున కళా పరిషత్ సంస్థ 1998లో తెనాలి ప్రాంతంలో నిర్మించబడి 1999 నుండి నేటి వరకు అచెంచలుగా ఎదుగుతూనే ఉంది.అట్టి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పెద్దీటి యోహాను అంతర్జాతీయ సంస్థ నిర్మాణం పొందిన గుర్తింపుతో రిజిస్ట్రేషన్ నెంబర్ 76/1991 ఆంధ్రప్రదేశ్ గుంటూరు ప్రధాన కార్యాలయంలో నిర్మించి వందలాది సేవా కార్యక్రమాలను చేస్తూ జాతీయ అంతర్జాతీయ గుర్తింపును పొందుకున్నారు.సంస్థ ప్రధాన లక్ష్యంలో భాగంగా కళాకారులను,నాటక రచయితలను కవులను గుర్తిస్తుండడమే కాకుండా ప్రజాసేవ కోసం సమాజ సేవ కోసం పాటుపడుతూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వందలాది సమస్యలపై పోరాటాలు చేస్తున్న వివిధ విభాగాలలో అత్యున్నత సేవలు కనపరుస్తున్న మేధావులకు జర్నలిస్టులకు కవులకు కళాకారులకు గౌరవ డాక్టరేట్ పురస్కారాలను అందించడం అంతర్జాతీయ సంస్థ ప్రధాన లక్ష్యంగా వందలాది మందిని గుర్తించి తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా సంస్థ ప్రతిభను సంస్థ ప్రతిష్టను సంస్థ కీర్తిని చాటిచెబుతున్నాడమే కాకుండా వందలాది వేలాది మంది సంస్థ ప్రతినిధులను సిద్ధపరుస్తూ మహాకవి గుర్రం జాషువా ఆశయాలను నిలబెడుతున్నారు.2014 లో కళా రంగానికి చెందిన నాగార్జున విశ్వవిద్యాలయ పురస్కార్ అవార్డును అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకున్నారు.2022లో అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా క్రైస్తవ సాహిత్యం పై సాహిత్య పురస్కారాన్ని అందుకున్నారు. 2005 గవర్నర్ సుశీల్ కుమార్ షిండే చేతుల మీదుగా 'సేవా తపస్వి పురస్కార అవార్డులు అందుకున్నారు.200 కు పైగా కవి సమ్మేళనాలు నిర్వహించారు.2012లో అప్పటి పౌరసరఫరాల శాఖ మంత్రి కాసు కృష్ణారెడ్డి చేతుల మీదుగా బుర్రకథ విశిష్ట జానపద రత్న గోల్డ్ మెడల్ ను పొందుకున్నారు.సాహిత్యమే ఊపిరిగా జీవిస్తున్న డాక్టర్ పెద్దీటి యోహాను జీవితం తెరిచిన తెల్లటి పుస్తకం లాంటిది.వెయ్యికి పైగా సన్మానాలు పొందుకున్నారు.2018 గుర్రం జాషువా పురస్కారం.2018న కందుకూరి వీరేశలింగం పురస్కారాలను అందు కున్నారు.ఎన్జీవో కళ్యాణ మండపం తెనాలి మొదలుకొని సీనియర్ సిటిజన్ హాల్ తెనాలి వరకు తెనాలి దుగ్గిరాల ప్రాంతాలలో సంస్థ తరపున ఎక్కువ సేవా కార్యక్రమాలు నిర్వహించారు.హరిహర కళాభవన్.రవీంద్ర భారతి.ఠాగూర్ గ్రంథాలయం విజయవాడ.పలు ప్రతిష్టాత్మక కళాభవనాలలో సంస్థ తరపున అనుమతులతో కూడిన కార్యక్రమాలు నిర్వహించి అంతర్జాతీయ సేవా సంస్థ గుర్తింపుకు గొప్ప పేరు తీసుకొచ్చారు.ఇంతటి గుర్తింపు పొందిన ఐఎస్ఓ అంతర్జాతీయ సంస్థను ఈ మధ్యకాలంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించబడిన కార్యక్రమం అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించబడగా తెనాలిలోని దుగ్గిరాల గ్రామంలో నిర్మించబడిన ఇంత పెద్ద సంస్థ హైదరాబాదులో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించడం పలువురు వ్యక్తులకు సేవా కార్యక్రమాలను గుర్తిస్తూ గౌరవ డాక్టరేట్లను ప్రధానం చేస్తూ గౌరవించుకోవడం నచ్చని కొంతమంది వ్యక్తులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ సంస్థపై బురదజల్లే ప్రయత్నం చేస్తుండడంతో పాటు నకిలీ సంస్థ అంటూ కచరరాతలతో రెచ్చిపోయారు.పోలీసులు అరెస్టు చేశారంటూ సంస్థను అప్రతిష్టపాలు చేసే కుట్రలుపన్నారు.38 సంవత్సరాలుగా సుదీర్ఘ కాలం పాటు కొనసాగుతున్న ఏకైక అంతర్జాతీయ సంస్థ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ విదేశాల్లో గుర్తింపు పొందినదిగా ఉంటుండగా కొత్తగా పుట్టుకొచ్చిన సంస్థలకు చెందిన వ్యక్తులు తెలంగాణ ఆంధ్ర ప్రాంతం అంటూ విడదీస్తూ గుర్రం జాషువా కళాపరిషత్ పేరును అప్రతిష్ట పాలు చేయాలనుకోవడం పచ్చి అవివేకం.నిప్పులాంటి సంస్థపై నిందలు వేస్తే కాలమే తగిన బుద్ధి చెబుతుందని సంస్థ ప్రతినిధులు అంటున్నారు.కొత్తగా పుట్టుకొస్తున్న సేవా సంస్థలు ఇలాంటి కార్యక్రమాలు చేస్తుండగా లేనివి 38 సంవత్సరాలుగా సుదీర్ఘ సేవలు అందిస్తున్న సంస్థపై సంస్థ అసత్యపు ప్రచారం చేస్తుండడం ముమ్మాటికి సరికాదు. వ్యవస్థాపక అధ్యక్షులు కళాతపస్వి డాక్టర్ పెద్దీటి యోహాను ను మనస్ఫూర్తిగా గౌరవించుకోవాలి.80 సంవత్సరాల వయసు కలిగిన పెద్దాయనను అవమాన పరుస్తాం అనుకోవడం అవివేకం, మూర?త్వంగా భావించాల్సి ఉంది.సంస్థ గుర్తింపును సంస్థ గౌరవాన్ని కొంతమంది వ్యక్తులు కావాల్సికొని అపనిందలపాలు చేయాలనుకోవడం వాళ్ల వాళ్ల విజ్ఞతకే వదిలేద్దాం.ఎవరు ఏం మాట్లాడినా ఎవరు ఏం తప్పుగా చిత్రీకరించిన విశ్వఖ్యాతికి చెందిన ఐఎస్ఓ సంస్థ అంతర్జాతీయ గుర్తింపు పొందుకున్నది మాత్రం ఎవరూ చెరిపి వేయలేరు.తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా కళాతపస్వి పద్మభూషణ్ గుర్రం జాషువా పేరు మీద నడుస్తున్న సంస్థ లాంటి మరొక సంస్థ 38 సంవత్సరాల పాటు ఎక్కడ ఉందో కనీసం గుర్తు గుర్తించండి అంటూ సంస్థ ప్రతినిధులు తెలుపుతున్నారు.సంస్థ పుట్టినప్పుడు కనీసం మచ్చుకైనా పుట్టని వ్యక్తులు గిట్టని మాటలతో గిట్టనిగ రాతలతో గాబర పడితే కాలం తగిన బుద్ధి చెబుతుందన్నారు.షెడ్యూల్ కులాల జాతికి చెందిన అంతర్జాతీయ తపస్వి పద్మభూషణ్ గుర్రం జాషువాను తన చివరి శ్వాస వరకు గౌరవించుకుంటానని డాక్టర్ పెద్దీటి యోహాను తెలిపారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్ ఎత్తేసే కుట్ర

## రేవంత్ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
## బకాయిలు చెల్లించకుంటే చదువెలా సాగిస్తారు
## ప్రైవేట్ కాలేజీలకు మా మద్దతు కొనసాగిస్తాం
## కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి

**హైదరాబాద్,నవంబరు7(జై భీమ్ న్యూస్):**

ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తేసే కుట్రలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారని, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు అడిగితే.. ప్రైవేట్ కాలేజీ యజమాన్యాలని సీఎం రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ చేస్తారా..? అని ఫైర్ అయ్యారంటే అరథం చేసుకోవచ్చున్నారు. అసెంబ్లీ సాక్షిగా ప్రతినెలా బకాయిలు చెల్లిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి మాట ఇచ్చింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. బకాయిలు చెల్లిస్తామని టోకెన్లు ఇచ్చి మోసం చేసింది నిజం కాదా? అని నిలదీశారు. బకాయిలు చెల్లించకుండా కాలేజీలను మోసం చేస్తోంది నిజం కాదా? అని అన్నారు. శుక్రవారం బీజేపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతే... మరి టోకెన్లు ఎందుకు ఇచ్చినట్లు? అని ప్రశ్నించారు. రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా ఎందుకు హామీ ఇచ్చారని నిలదీశారు. చట్టసభలో ఇచ్చిన హామీకే విలువ లేకుంటే ఇక అసెంబ్లీకి విలువ ఏముందని అడిగారు. సార్వత్రిక ఎన్నికలకు ముందే తెలంగాణ రూ.7 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని రేవంత్‌రెడ్డే చెప్పారు కదా? అని గుర్తుచేశారు. ఇప్పుడు అందుకు భిన్నంగా మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోతే కాలేజీలు ఎలా నడవాలని నిలదీశారు బండి సంజయ్. అధ్యాపకులకు జీతాలివ్వకపోతే విద్యార్థులకు చదవు చెప్పేదెవరు..? అని అడిగారు. కాలేజీ యాజమాన్యాలపై సీఎంకు ఉన్న కోపంతో.. విద్యార్థుల జీవితాలను బలి చేయాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. చట్టం పేరుతో బెదిరింపులకు పాల్పడితే పాలన నడవదనే విషయాన్ని సీఎం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించి చట్టం గురించి మాట్లాడితే మంచిదని సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగిస్తారా? ఎత్తి వేస్తారా? ప్రజలకు స్పష్టం చేయాలని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించేదాకా.. విద్యార్థులు, అధ్యాపకులు, కాలేజీ యాజమాన్యాల ఆందోళనకు బీజేపీ మద్దతు కొనసాగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.



# ప్రైవేట్ విద్యాసంస్థల తాట తీస్తా

**విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటారా**
**బంద్ పెట్టి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తానంటే ఎలా**
**విద్యార్థుల అకడమిక్ ఇయర్ లాస్‌కు ఎవరు బాధ్యులు**
**ఫీజులు ఇష్టానుసారం పెంచి రియంబర్స్‌మెంట్‌పై ఒత్తిడి**
**రాజకీయ పార్టీల ఉచ్చులో పడి బెదిరిస్తే ఊరుకునేది లేదు**
**ప్రైవేట్ విద్యాసంస్థల తీరుపై సిఎం రేవంత్ ఘాటు హెచ్చరికలు**

**హైదరాబాద్,నవంబరు7(జై భీమ్ న్యూస్):**

ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులు తమాషా చేస్తే తాటతీస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. విద్య అనేది సేవ.. వ్యాపారం కాదని స్పష్టం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలు సేవ చేయడం లేదు.. వ్యాపారం చేస్తున్నాయని సీరియస్ అయ్యారు. శుక్రవారం గాంధీభవన్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులకు నష్టం కలిగిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఫీజు రీయంబర్స్ మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కాలేజీలను బంద్ చేయించిన వారితో చర్చలు ఎలా ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఫీజురీయంబర్స్‌మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు ఇటీవల బంద్‌కు పిలుపునిచ్చాయి. ప్రభుత్వం వెంటనే ఫీజురీయంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశాయి. లేకపోతే నిరవధిక ఆందోళన చేపడతామని హెచ్చరించాయి. తెలంగాణ ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో విద్యాసంస్థలను కొనసాగించడం చాలా కష్టంతో కూడుకున్నదని ప్రైవేటు విద్యాసంస్థలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలోనే ప్రైవేటు విద్యాసంస్థలపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్ అయినట్లు తెలుస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు చేపట్టిన బంద్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. విడతల వారీగా బకాయిలు చెల్లిస్తామన్నారు. మా హయాంలోని బకాయిలు ముందు చెల్లిస్తాం గతంలో ఉన్న బకాయిలపై చర్చిస్తామని అన్నారు.అయితే బందులతో విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడొద్దన్నారు. ఇలా చేయడం విద్యార్థులపై ప్రభావం చూపదా అని అన్నారు. బకాయిలు ఇవాళ కాకపోతే రేపు వసూలవుతాయి. కాలేజీలు బంద్ పెడితే విద్యార్థులు కోల్పోయిన సమయం తిరిగి వస్తుందా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులకు ఇబ్బంది లేదు. అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి. రాష్ట్రానికి నెలకు రూ.18వేల కోట్ల ఆదాయం వస్తోంది. జీతాలు, వడ్డీలు, ఇతర ఖర్చులు పోనూ మిగిలేది రూ.5వేల కోట్లే. ఈ ఆదాయంతో రాష్ట్రాన్ని ఎలా నడపాలో చెప్పండి. ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నారా? కాలేజీలను బంద్ చేయించినవారితో చర్చించేదేముంది? ఏ కాలేజీ ఎంత డొనేషన్ వసూలు చేస్తుందో నాకు తెలుసు. కాలేజీలో నిబంధనలు పాటించకపోతే ఎలా? ఇష్టానుసారం ఫీజులు పెంచుకుంటూ పోతే ఎలా? విద్య వ్యాపారం కాదు.. విద్యను సేవగా భావించాలి. రాజకీయ నేతలు అండగా ఉన్నారని విద్యార్థులతో ఆడుకోవద్దు. అడ్డగోలుగా ఫీజులు పెంచుకుని వచ్చి రీయింబర్స్‌మెంట్ అడుగుతున్నారు. కాలేజీలకు అనుమతుల విషయంలో ఎన్నో అక్రమాలు ఉన్నాయి. కాలేజీల యజమానులు ప్రభుత్వాన్నే బ్లాక్ మెయిల్ చేస్తారా? బీసీ నేత ఆర్.కృష్ణయ్య కూడా అమాయకంగా వాళ్ల ఉచ్చులో పడ్డారు. ఆర్.కృష్ణయ్య, మందకృష్ణ ముందుకొస్తే వాళ్ల చేతికే చిట్టా ఇస్తా. నాలుగు నెలలు ప్రభుత్వాన్ని మీరే నడపండని సీఎం అన్నారు.

# వెలిగొండ అసంపూర్తిపై మంత్రి ఆవేదన

**గతంలో ప్రాజెక్ట్ జాతికి అంకితం అంటూ జగన్ మోసం**
**ఫీడర్ కెనాల్‌ను పరిశీలించిన మంత్రి నిమ్మల**

**ఒంగోలు,నవంబరు7(జై భీమ్ న్యూస్):**

వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి 1996లో సీఎం చంద్రబాబు భూమి పూజ చేశారని, 30 ఏళ్లుగా ప్రాజెక్టు నిర్మాణం జరగడంపై ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ప్రతి 15 రోజులకి ఒక సారి సీఎం చంద్రబాబు ప్రాజెక్టు నిర్మాణంపై రివ్యూ చేస్తున్నారని, 2026 కల్లా వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తాం అని చెప్పారు. నేడు ఇటీవల మొంథా తుపాను కారణంగా దెబ్బతిన్న వెలిగొండ ఫీడర్ కెనాల్‌ను ఇరిగేషన్ నిపుణుల బృందంతో కలిసి ఆయన పరిశీలించారు. ప్రాజెక్టు పెండింగ్ పనులపై అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పూర్తి కాని వెలిగొండ ప్రాజెక్టును వైఎస్ జగన్ జాతికి అంకితం అంటూ ప్రకాశం జిల్లా ప్రజల్ని మోసం చేశారని ఆయన విమర్శించారు. ఆయకట్టు రైతులకు నీరందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి నిమ్మల చెప్పుకొచ్చారు. మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వెలిగొండ ఫీడర్ కెనాల్‌ను ఇరిగేషన్ నిపుణుల బృందంతో కలిసి మంత్రి నిమ్మల ఈరోజు పరిశీలించారు. ప్రాజెక్టు పెండింగ్ పనులపై అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. జంట సొరంగాల్లోకి వచ్చిన నీటిని తొలగించే పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో వచ్చే వరదలను దృష్టిలో పెట్టుకుని, ఫీడర్ కెనాల్ సీసీ వాల్ లైనింగ్ నిర్మాణం డిజైన్స్ అప్రూవల్ చేయాలని సూచించారు. ఫీడర్ కెనాల్ లైనింగ్, 3 కి.మీ పొడవున రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల కోసం రూ.456 కోట్లతో టెండర్లు పిలిచాం అని, ఈ నెలలో ఫీడర్ కెనాల్ పనులు మొదలు పెట్టబోతున్నాం అని మంత్రి నిమ్మల తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు పగలు, రాత్రి పనులు జరుగుతున్నాయి. వెలిగొండ నిర్మాణం పూర్తి కాకుండానే గత ప్రభుత్వంలో వైఎస్ జగన్ ప్రారంభించారు. తల్లినీ, చెల్లిని మోసం చేసిన ఆయనకి ప్రకాశం జిల్లా ప్రజల్ని మోసం చెయ్యడం లెక్కకాదు. జగన్ చర్యలు హాస్యాస్పదం. జగన్ మానసిక పరిస్థితి విచిత్రంగా ఉంది. జగన్ ప్రభుత్వంలో నిర్వాసితులకు ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదు. హంద్రీనివా రాయలసీమకి జీవనాడి. 2025లోనే హంద్రీనివా ప్రాజెక్టు పూర్తి చేశాం' అని మంత్రి నిమ్మల గుర్తు చేశారు.

# ప్రైవేట్ కాలీజీల సమాఖ్యకు చుక్కెదురు

**అధ్యాపక సభకు అనుమతి ఇవ్వలేమన్న హైకోర్టు**

**హైదరాబాద్,నవంబరు7(జై భీమ్ న్యూస్) :**

ఉన్నత విద్యా సంస్థల సమాఖ్యకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. హైదరాబాద్‌లో శనివారం నిర్వహించే అధ్యాపక సభకు అనుమతి నిరాకరించింది న్యాయస్థానం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఉన్నందున సెక్యూరిటీ ఇవ్వలేమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ క్రమంలో అధ్యాపక సభ అనుమతి కోసం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేశారు. ఈ పిటీషన్‌పై జస్టిస్ శ్రవణ్ కుమార్ విచారణ జరిపారు. అధ్యాపక సభకు ఎల్బీ స్టేడియం లేదా మరోచోట అయినా ఫర్లేదని అనుమతి ఇవ్వాలని సమాఖ్య లాయర్ కోరారు. అయితే, కాలేజీల బంద్‌ని రాష్ట్ర సర్కార్ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించింది హైకోర్టు. ఈ సభకు అనుమతి ఇవ్వడానికి ఉన్న అభ్యంతరం ఏంటని న్యాయస్థానం ప్రశ్నించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పక్రియ ముగిసే వరకు హైదరాబాద్ సిటీలో భారీ సభకు అనుమతి ఇవ్వలేమని ప్రభుత్వ న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో అధ్యాపక సభకు వారం రోజుల తర్వాత అనుమతిపై నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# చెరువును కాపాడారు.. వరద ముప్పు తప్పించారు







**భవిష్యత్తుకు బాటలు వేస్తున్న హైడ్రాకు ధన్యవాదాలు**
**హైడ్రాకు బాసటగా ర్యాలీలు నిర్వహించిన ప్రజలు**

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

మా చెరువును కాపాడారంటూ కొన్ని కాలనీల ప్రజలు, మాకు వరద ముప్పు తప్పించారని మరి కొన్ని కాలనీల నివాసితులు హైడ్రాకు శుక్రవారం అభినందనలు తెలిపారు. భవిష్యత్ తరాలకు బాటలు వేస్తున్న హైడ్రాకు పలు కాలనీల ప్రజలు బాసటగా నిలిచారు. హైడ్రా వచ్చింది మా కష్టాలు తీర్చిందంటూ పలువురు సంతృప్తి వ్యక్తం చేశారు. వరద కష్టాలను తాము నేరుగా చూశాం.. హైడ్రాకు ఫిర్యాదు చేయగానే ఆ సమస్యను పరిష్కరించిన తీరును కూడా గమనించాం.. దశాబ్దాల సమస్యకు ఇంత త్వరగా పరిష్కారం దొరుకుతుందని తాము ఊహించలేదంటూ పలువురు హైడ్రాకు అభినందనలు తెలిపారు. ర్యాలీలు తీసి, హైడ్రాకు అభినందనలు తెలుపుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. బాగ్‌లింగంపల్లి శ్రీరాంనగర్ బస్తీ కష్టాలు వర్ణనాతీతం.. 5 సెంటీమీటర్ల వర్షం పడితే ఈ బస్తీని వరద ముంచెత్తుతుంది. నడుం లోతు నీటిలో ఇళ్లకు చేరడం గగనం. హైడ్రాకు ఫిర్యాదు చేయగానే వచ్చి హుస్సేన్ సాగర్ ప్రధాన వరద కాలువకు అనుసంధానం చేయడంతో సమస్య పరిష్కారమైంది. ఇక్కడ స్థానిక ప్రజాప్రతినిధి వరద కాలువను ఆక్రమించి మల్లించడం వల్లే ఈ సమస్య తలెత్తిందనగానే వెంటనే ఆ సమస్యను పరిష్కరించిన హైడ్రాకు ధన్యవాదాలంటూ ర్యాలీ నిర్వహించి మద్దతు పలికారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తూముకుంట మున్సిపాలిటీ దేవరయాంజల్ విలేజ్‌లోని తురకవాణికుంట నుంచి దేవరయాంజల్ చెరువుకు వెళ్లే వరద కాలువ 6 మీటర్ల వెడల్పుతో ఉంటుంది. అక్కడ కొంతమంది ఆ నాలాను కేవలం 2 ఫీట్ల పైపులైను వేసి మిగతా భూమిని కబ్జా చేయడంతో తమ ప్రాంతాలన్నీ నీట మునుగుతున్నాయని హైడ్రాకు ఫిర్యాదు చేశాం. నెల రోజుల్లో సమస్యను పరిష్కరించిన హైడ్రాకు ధన్యవాదాలు తెలిపారు.

**ముష్కిన్ చెరువును కాపాడిన హైడ్రాకు ధన్యవాదాలు..**

ముష్కిన్ చెరువును కాపాడిన హైడ్రాకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఉదయం ర్యాలీలు నిర్వహించి హైడ్రాకు మద్దతు తెలిపారు. అభివృద్ధి పేరిట చెరువు ముష్కిన్ చెరువు ఎఫ్.టీ.ఎల్ పరిధిలో మట్టి పోసి బండ్ నిర్మాణం చేపట్టడంతో సరస్సు సహజ ప్రవాహం ఆగిపోగా, చెరువు నీరు కాలుష్యానికి గురైంది. సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ముష్కిన్ చెరువు మత్స్యకారుల జీవనాధారంగా ఉండేది. వారు తరతరాలుగా ఇక్కడ చేపల వేట చేసేవారు. ఆ కాలంలో వారి కుటుంబాలు కూడా ఈ సరస్సు నీటినే తాగేవారు. కానీ ఇటీవల కాలంలో సరస్సు కాలుష్యానికి గురై జీవవైవిధ్యం కోల్పోయింది. మా ఫిర్యాదుతో హైడ్రా అధికారులు వెంటనే స్పందించి, ఎఫ్.టీ.ఎల్ పరిధిలో పోసిన మట్టిని పూర్తిగా తొలగించారు. చెరువు సహజ పరిమాణం పునరుద్ధరించడంతో సరస్సు తిరిగి తన పాత అందాన్ని సంతరించుకుంది.మాకెంతో ఆనందంగా ఉంది.. చెరువును కాపాడిన హైడ్రాకు కృతజ్ఞతలంటూ మత్స్యకారులు, స్థానికులు హైడ్రా చర్యలను అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి నీటి వనరులను రక్షించాలనే తమ ఆకాంక్షను వ్యక్తం చేశారు.

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వందేమాతరం గీతాలాపన

**వందేమాతరం గీతాన్ని ఆలపించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా అధికారులు, ఉద్యోగులు**






**జై భీమ్ న్యూస్ (హనుమకొండ)**

బంకించంద్ర ఛటర్జీ దేశభక్తి గీతం వందేమాతరం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం వందేమాతరం గీతాలాపన చేశారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని దేశభక్తి గీతం వందేమాతరం గీతాన్ని ఆలపించారు. దేశ స్వాతంత్రోద్యమంలో దేశవాసులందరికీ స్ఫూర్తిని నింపిన బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గీతం శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తిచేసుకుంది. కేంద్ర ప్రభుత్వం వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించడంతో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొని వందేమాతరం గేయాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి మహమ్మద్ గౌస్ హైదర్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బల్దియాలో వందేమాతరం గీతం ఆలాపన






**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

వందేమాతరం 150 వార్షిక వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని వందేమాతర గీతాన్ని ఆలపించిన గ్రేటర్ వరంగల్ నగర మేయర్,మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణి.ఈ కార్యక్రమంలో అదనపు. కమిషనర్ చంద్రశేఖర్, సి.ఎం.హెచ్ ఓ డా.రాజారెడ్డి ,ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు రవీందర్ సమ్మయ్య, ఎం.హెచ్. ఓ డా.రాజేష్, ఈ.ఈ రవి కుమార్, జే ఏ ఓ సరిత, సూపరిండెంట్ ఆనంద్, డిఈ లు ,ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

## సవాల్ విసిరిన బైక్ దొంగలు


**ఏలూరు,నవంబర్7(జై భీమ్ న్యూస్):**

గుట్టు చప్పుడు కాకుండా అందినకాడికి దండుకొని ఎంజాయ్ చేసే దొంగలు ఉన్నారు.. అయితే, ఏ దొంగ అయినా.. ఇప్పుడు కాకపోతే.. కొంత కాలానికైనా దొరకకుండా తప్పించుకోలేడు.. మరికొందరైతే పోలీసులకే సవాల్ విసిరే వాళ్లు ఉన్నారు.. తాజాగా, పోలీసులకు సవాల్ విసిరిన ఓ దొంగను పట్టుకుని.. చుక్కలు చూపించారు పోలీసులు.. బైక్ చోరీలకు పాల్పడడమే కాదు.. చోరీ చేసిన బైకులను అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సా చేస్తూ పోలీసులకే సవాల్ విసిరాడు ఓ దొంగ.. 100 బైకులు చోరీ చేశా.. తనపై రెండు కేసులు ఉన్నాయి.. ఏం చేస్తారో చేయండి అంటూ మద్యం మత్తులో పోలీసులకే సవాల్ విసిరాడు ఓ దొంగ.. అయితే, దొంగ మాట్లాడిన మాటలను ఏలూరు పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. వీడియో వైరల్ అయిన కొద్ది రోజుల్లోనే ఏం చేస్తారో చేయండి అంటూ మాట్లాడిన బైక్ దొంగ దలాయి గణెళిష్ తో పాటు బైక్ చోరీలకు పాల్పడుతున్న మరో నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల దగ్గర నుంచి తొమ్మిది లక్షల విలువ చేసే పన్నెండు బైక్‌లను ఏలూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## మహిళలు ఆర్ధికంగా ఎదగాలి

**డాక్టర్.అనితా రెడ్డి**

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**



అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్. అనితా రెడ్డి హన్మకొండ నివాసి పేద మహిళల విజయ కుట్టు శిక్షణ పూర్తి చేసిన మహిళ కుట్టు మిషన్ అందిస్తే కుటుంబ ఆర్థిక ఎదుగుదలకు ఉపాధి మార్గంగా ఎంచుకుంటానని సహాయం చేయమని డాక్టర్. అనితా రెడ్డి ని సహాయం కోరగా స్పందించిన డాక్టర్.అనితా రెడ్డి కుట్టు మిషన్ ను తన సంస్థ ద్వారా బాలసముద్రంలోని తన ఇంటి వద్ద ఉచితముగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్. అనితా రెడ్డి మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి శిక్షణలో నైపుణ్యం సాధించి ఉపాధి అవకాశాలకు వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని అన్నారు, మహిళల ఆర్థికాభివృద్ధిలోనే దేశాభివృద్ధి దాగి ఉందని, అన్నారు, మహిళల ఆలోచనలను ఆచరణలో పెట్టి స్థాయికి ఎదగాలని, మహిళల ఎదుగుదలకు కుటుంబం, సమాజం సహకరించాలని అప్పుడే నిజమైన మహిళా సాధికారికత అన్నారు, అనురాగ్ సొసైటీ ద్వారా గత ఇరవై అయిదు సంవత్సరాలుగా ఎంతో మంది మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని ఎందరికో కుట్టు మిషన్లు ఉచితముగా అందించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ అనితా రెడ్డి, విజయ, మంగ, ఆటో డ్రైవర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గండి రామారం పంపు హౌస్ ఎత్తిపోతల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జై భీమ్ (స్టేషన్ ఘన్పూర్)**





చిల్పూర్ మండలం, గండి రామారం పంపు హౌస్‌ను తెలంగాణ మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి సందర్శించి ఎత్తిపోతల పనుల పురోగతిని సమీక్షించారు. అక్కడ పనిచేస్తున్న ఇంజనీర్లు, అధికారులతో మాట్లాడి ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని సూచించారు. రైతుల సాగుకు నీటిని అందించేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.ఈ ఎత్తిపోతల పథకం ద్వారా వేల ఎకరాల భూమికి నీటి సదుపాయం లభించబోతోంది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టును సమయానికి పూర్తి చేసి వ్యవసాయ రంగ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## జిల్లా స్థాయి యువజనోత్సవాలు - 2025

**జిల్లా యువజన, క్రీడా అధికారి ఆజీజ్**

**వరంగల్, నవంబర్ 7 (జై భీమ్ న్యూస్)**

జిల్లా యువజన, క్రీడా కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు ఈ నెల 12న నిర్వహించనున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడా అధికారి ఆజీజ్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర యువజనోత్సవాలకు అర్హత సాధించేందుకు ఈ పోటీలు జిల్లా స్థాయిలో జరగనున్నాయి. ఈ ఉత్సవాల్లో సాంస్కృతిక మరియు లైఫ్ స్కిల్ విభాగాల్లో యువత పాల్గొనవచ్చని తెలిపారు. సాంస్కృతిక విభాగంలో జానపద నృత్యం (ఫోక్ డాన్స్ గ్రూప్), జానపద గీతాలు (ఫోక్ సాంగ్ గ్రూప్) పోటీలు నిర్వహించబడతాయి. లైఫ్ స్కిల్ విభాగంలో కథ రచన, కవితా రచన, వక్తృత్వం (డిక్లేమేషన్), చిత్రలేఖనం, ఎక్స్టెంపోర్ స్పీచ్ వంటి వ్యక్తిగత పోటీలు ఉంటాయి. జానపద నృత్య బృందంలో గరిష్టంగా 10 మంది మాత్రమే ఉండాలని, ప్రదర్శన వ్యవధి 15 నిమిషాలు మించరాదని చెప్పారు. జానపద గీతాల బృందంలో కూడా 10 మంది మాత్రమే పాల్గొనవచ్చని, ప్రదర్శన వ్యవధి 7 నిమిషాలు మాత్రమేనని వివరించారు. వ్యక్తిగత పోటీలలో కథ, కవితా రచనలకు 60 నుండి 90 నిమిషాల సమయం కేటాయించబడింది. చిత్రలేఖనానికి ఏ3 పరిమాణంలో కాగితం ఇవ్వబడుతుందని, వక్తృత్వానికి 5 నిమిషాల సమయం ఉండబోతుందని తెలిపారు. పాల్గొనదలచిన యువత దరఖాస్తులు నవంబర్ 12వ తేదీ ఉదయం 5 గంటలలోగా సమర్పించాలన్నారు. వివరాలకు 7995503018, 8106060686 నంబర్లలో లేదా %ఎంశీఎస్త్రశ్రీతీబతీఖ్రశ్రీఏస్త్రఖ్రఅశ్రీ.ఙశీఎ% మెయిల్ ద్వారా సంప్రదించాలని సూచించారు. జిల్లా స్థాయి విజేతలు రాబోయే రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలు జనవరి 10 నుండి 12, 2026 వరకు జరిగే కార్యక్రమాల్లో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాల పర్యవేక్షణ బాధ్యతను జిల్లా యువజన, క్రీడా శాఖలోని బి.అనిల్ కుమార్, '%వా%' స్థాయి ఫీల్డ్ అధికారి నిర్వహించనున్నారని పేర్కొన్నారు.

## ఖమ్మంలో 18.7 కిలోల గంజాయి స్వాధీనం

**ఖమ్మం, నవంబర్ 7 (జై భీమ్ న్యూస్)**



ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం నేడు రెండు గంజాయి కేసులను గుర్తించి భారీ మొత్తంలో గంజాయి స్వాధీనం చేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, 18.700 కిలోల గంజాయి, రెండు బైకులు, ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుల్లో ఐదుగురు వ్యక్తులు అరెస్టు అయినట్లు సమాచారం. అరెస్టయిన వారు... సిలాసాగ్ ఎస్.ఆర్. పవన్ కార్తిక్ (జగదేవ్‌పూర్, సిద్దిపేట), రాజ్ అరుణ్ కోలనుపాక (అలేరు), మొహమ్మద్ ఖాహా మొయినుద్దీన్ (ఖమ్మం), మొహమ్మద్ అరఫాత్ హుస్సేన్ (ఖమ్మం), షేక్ షఫీ (ఖమ్మం). ఈ ఘటనకు సంబంధించి రెండు వేర్వేరు కేసులు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు.

# పీ.డీ.ఎస్.యు రాష్ట్ర 23వ మహాసభల ఆహ్వాన సంఘం గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఆహ్వాన సంఘం అధ్యక్షురాలు ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**



డిసెంబర్ 10,11,12 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర 23వ మహాసభల ఆహ్వాన సంఘం గోడ పత్రికలను ఈరోజు కాకతీయ విశ్వవిద్యాలయం గేట్ నెంబర్ 1 ముందు పి.డి.ఎస్.యూ రాష్ట్ర 23వ మహాసభల ఆహ్వానం సంఘం అధ్యక్షురాలు ప్రొఫెసర్ కాత్యాయనీ విద్మహే, ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే, పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, లు మాట్లాడుతూ 1970వ దశకంలో జార్జిరెడ్డి ప్రేరణతో ఆవిర్భవించిన పీ.డీ.ఎస్.యు 50 సంవత్సరాలుగా దేశంలో శాస్త్రీయమైన,సమానమైన విద్య విధానం కోసం నిరంతరం అలుపెరగని పోరాటాలు నిర్వహించిన చరిత్ర పి.డి.ఎస్.యూ కు ఉంది అన్నారు. నేడు దేశంలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజం రోజురోజుకు పేచరిల్లిపోతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో తమకు అనుకూలమైనటువంటి పాఠ్యాంశాలను చేర్చి సైన్స్ ను తొలగిస్తున్నారు. సమానమైన,నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందుతున్నాయని ఆరోపించారు.విద్యను వ్యాపార సరుకుగా మారుస్తూ విదేశీ, ప్రైవేటు యూనివర్సిటీలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేస్తున్నారు. దీనివలన పేద,బడుగు,బలహీన వర్గాల విద్యార్థులు నేడు ఉన్నత విద్యకు దూరమవుతునారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో ప్రగతిశీల ఉద్యమంలో భాగస్వాములై విద్య పరిరక్షణ కోసం పీ.డీ.ఎస్.యు రాష్ట్రవ్యాప్తంగా బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మించవలసిన తెలిపారు.డిసెంబర్ 10,11,12 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయవలసిందిగా విద్యార్థులకు, మేధావులకు,ప్రజాస్వామికవాదుల పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్,పి.డి.ఎస్.యు పూర్వ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి కోటేశ్వర్, మాజీ రాష్ట్ర నాయకులు ఎలకంటి రాజేందర్,సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కార్యదర్శి రాచర్ల బాలరాజు, పి.డి.ఎస్.యూ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు ఎం.డి. ఫ్రాహాన్,రమణ,సన్నీ, యూనివర్సిటీ నాయకులు రాజేష్,రాంబాబు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో కలిసి జాతీయ గీతాన్ని సామూహిక ఆలపించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో తనిఖీ చేసిన కలెక్టర్**

**స్టోర్ రూమ్ లో కాలం చెల్లిన వస్తువులు ఉండడంపై వార్డెన్ కు షో కాజ్ నోటీసు**

**జై భీమ్ న్యూస్ (వరంగల్ జిల్లా/వర్ధన్నపేట)**

జాతీయ గీతాన్ని మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం వర్ధన్నపేట ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని , అధికారులు, విద్యార్థులతో కలిసి సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి, భారతదేశం ఒకటే అని గర్వంగా చెబుతుందని అన్నారు. ఈ గీతం మన దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతి విద్యార్థి ఈ భావనను మనసులో నిలుపుకోవాలని సూచించారు. అలాగే ప్రతిరోజూ పాఠశాలలో వందేమాతరం గేయాన్ని ఆలపించడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత భావాలు మరింత బలపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు ఈ గీతం ద్వారా దేశసేవా స్ఫూర్తిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు.

**గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో తనిఖీ చేసిన కలెక్టర్**

**స్టోర్ రూమ్ లో కాలం చెల్లిన వస్తువులు ఉండడంపై వార్డెన్ కు షో కాజ్ నోటీసు**

ఈ సందర్భంగా గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్ విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు,తరగతి గదులను, వంటశాలలను, స్టోర్ రూమ్లను తనిఖీ చేశారు. స్టోర్ రూమ్ లో కాలం చెల్లిన రవ్వ ఉండడంపై వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షో కాజ్ నోటీసులు జారీ చేయాలని డిటీడీఓ ను ఆదేశించారు.తాజా సరుకులను అందించాలని, హాస్టల్ పరిసరాలను శుభ్రతను పాటించాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడం పై ఆరా తీశారు.విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలించారు. విద్యా ప్రమాణాలు మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలో రాసి వేయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు వేడి నీరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అనంతరం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించి వైద్య సిబ్బందితో, విద్యార్థులతో మాట్లాడి అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో ఇటువంటి శిబిరాలు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని అధికారులు సూచించారు.%స్త్ర%ఈ కార్యక్రమం లో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ సాంబశివరావు, ప్రధానోపాధ్యులు రామ్ దాస్ , వార్డెన్ యాకుబ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ పౌర సరఫరాల శాఖ అధికారి

**కొమురం భీం జిల్లా, నవంబర్ 7 (జై భీమ్ న్యూస్)**

రైస్ మిల్ యజమాని వద్ద లంచం స్వీకరిస్తూ పౌర సరఫరాల శాఖ అధికారి ఏసీబీ అధికారులకు చిక్కాడు. గురువారం రాత్రి జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ నర్సింగరావు రూ.75 వేల రూపాయలు లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆదిలాబాద్ ఏసీబీ డీఎస్పీ మధు తెలిపిన వివరాల ప్రకారం ౦ దహేగాం మండలానికి చెందిన వాసవి మోడ్రన్ రైస్ మిల్ యజమాని సందీప్ ప్రభుత్వ వడ్లను పీడీఎఫ్ బియ్యంగా మార్చి గోదాంలకు తరలించేందుకు ఎన్వోసీ ఇవ్వమని నర్సింగరావును కోరాడు. అయితే, నర్సింగరావు మూడు లారీలకు రూ.25 వేల చొప్పున మొత్తం రూ.75 వేల రూపాయలు లంచంగా డిమాండ్ చేసినట్లు వెల్లడించారు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. గురువారం రాత్రి రెబ్బెన%-%మంచిర్యాల రోడ్డుపై లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి నర్సింగరావుతో పాటు టెక్నికల్ అసిస్టెంట్ మణికంఠను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నర్సింగరావు ఇప్పటివరకు 16 లారీలకు లంచం తీసుకున్నట్లు అంగీకరించినట్టు అధికారులు తెలిపారు. ఏసీబీ కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తోంది.



# భారతదేశం గొప్ప చరిత్ర కలిగింది : డాక్టర్ నాగరాజ్

**కమలాపూర్, నవంబర్ 7 (జై భీమ్ న్యూస్)**

దేశ స్వాతంత్ర్యోద్యమానికి ప్రేరణనిచ్చిన మహోన్నత గీతం వందేమాతరం అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్ అన్నారు. శుక్రవారం కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది వందేమాతరం జాతీయ గీతంను సమూహంగా ఆలపించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ నాగరాజ్ మాట్లాడుతూ ౦ 1875 నవంబర్ 7న బంకిమ్ చంద్ర చటర్జీ వందేమాతరం రచించారు. ఈ గీతం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశ ప్రజలను ఏకతాటిపైకి తెచ్చింది. స్వాతంత్ర్యం కోసం అనేకమంది ప్రాణత్యాగాలు చేశారు. ఈ గీతం దేశభక్తి, ఐక్యతకు ప్రతీక” అని పేర్కొన్నారు. వందేమాతరం రచనకు 150 ఏళ్లు పూర్తవడం గర్వించదగ్గ విషయం అని అన్నారు. దేశ సేవలో భాగంగా వైద్య వృత్తిలో తమ వంతు కృషి కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భానుచందర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# హనుమకొండలో జాబ్ మేళా

**నవంబర్ 11న నిర్వహణ**

**జిల్లా ఉపాధి కల్పన అధికారి యం. శైలజ**

**హన్మకొండ, నవంబర్ 7 (జై భీమ్ న్యూస్)**

జిల్లాలోని నిరుద్యోగ యువకులు, యువతులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి యం. శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం (ఎంసీసీ వరంగల్) లో ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కానుందని చెప్పారు. జాబ్ మేళాలో సైల్ హెచ్ఆర్ సర్వీసెస్ లిమిటెడ్, వరంగల్, భరత్ బయోటెక్, డీమర్ట్, ఫ్లిప్కార్ట్ (హైదరాబాద్) సంస్థలు పాల్గొని వివిధ ఉద్యోగాలకు నియామకాలు చేపట్టనున్నాయని వివరించారు. ఈ సందర్భంగా ఆమె వివరాలు ఇలా వెల్లడించారు. సిఐఈఎల్ - హెచ్ఆర్ సర్వీసెస్ లిమిటెడ్, వరంగల్ సంస్థలో సేల్స్ మాన్ పోస్టులకు 15 ఖాళీలు ఉండగా, 18%-%25 సంవత్సరాల మధ్య వయస్సు గల, %బాాజ% లేదా ఇంటర్ అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. వేతనం ?14,000 ౦ ఈపిఎఫ్ గా ఉంటుందని తెలిపారు. భరత్ బయోటెక్, డీమార్ట్, ఫ్లిప్కార్ట్ (హైదరాబాద్) సంస్థలలో ఆపరేటర్స్, క్యాషియర్స్, అకౌంటెంట్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ పోస్టులకు 15 ఖాళీలు ఉన్నాయని, 18%-%32 సంవత్సరాల మధ్య వయస్సు గల, ఎస్ఎస్సి నుండి పీజీ వరకు అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వేతనం ?10,000 నుండి ?15,000 వరకు ఉంటుందని వివరించారు. ఆసక్తి గల నిరుద్యోగ యువకులు, యువతులు తమ విద్యార్హత సర్టిఫికెట్లు మరియు బయోడేటాతో 11 నవంబర్ 2025 ఉదయం 10.30 గంటలకు ఎంసీసీ వరంగల్ లో హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7893394393 నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించనున్నట్లు ఉపాధి కల్పన అధికారి యం. శైలజ పేర్కొన్నారు.

# శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఇంచార్జ్ ఈఓగా భాగం లక్ష్మీ ప్రసన్న బాధ్యతలు స్వీకరణ

**పాలకుర్తి, నవంబర్ 7 (జై భీమ్ న్యూస్)**



పాలకుర్తి మండలంలోని ప్రసిద్ధ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి కొత్త ఇంచార్జ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా భాగం లక్ష్మీ ప్రసన్న శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వుల మేరకు ఆమె ఈ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం లక్ష్మీ ప్రసన్న లింగాలఘణపురం మండలం నవాబుపేటలో గల శ్రీ కోదండ రామస్వామి దేవాలయం ఈవోగా పనిచేస్తున్నారు. అదనపు బాధ్యతగా పాలకుర్తి శ్రీ సోమేశ్వర ఆలయ ఇంచార్జ్ ఈఓగా నియమించబడ్డారు. ఇప్పటి వరకు ఈ ఆలయ ఇంచార్జ్ ఈఓగా మత్స్యగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఈఓ సల్వాది మోహన్ బాబు పనిచేశారు. ఆయన తన పదవీ కాలంలో ఆలయ నిర్వహణ, భక్తుల సౌకర్యాల మెరుగుదల, ఉత్సవాల విజయవంతమైన నిర్వహణలో విశేష కృషి చేశారని ఆలయ సిబ్బంది పేర్కొన్నారు. నూతన ఈఓగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆలయ అర్చకులు, సిబ్బంది, స్థానిక భక్తులు భాగం లక్ష్మీ ప్రసన్నకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ పర్యవేక్షణలో పారదర్శకత, భక్తులకు మెరుగైన సేవలు అందించడంపై దృష్టి సారిస్తానని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఆలయ నిర్వహణలో మరింత శ్రద్ధ తీసుకొని, ఉత్సవాల సమయంలో భక్తుల రద్దీని సమర్థవంతంగా నియంత్రించడమే కాకుండా, ఆలయ పరిసరాల పరిశుభ్రత, సౌకర్యాల విస్తరణపై కృషి చేస్తానని భాగం లక్ష్మీ ప్రసన్న స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శర్మ, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎలైట్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

**హన్మకొండ, నవంబర్ 7, (జై భీమ్ న్యూస్)**

పట్టణంలోని ప్రకాశ్‌రెడ్డిపేటలో ఉన్న ఎలైట్ ఆసుపత్రిని డాక్టర్ అప్పయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి, ఐపి, ల్యాబ్, స్కానింగ్ తదితర విభాగాలను పరిశీలించారు. ల్యాబ్ ఫీజు వివరాలు స్పష్టంగా ప్రదర్శనా పట్టికలో ఉంచాలని, స్కానింగ్ విభాగానికి సంబంధించిన రికార్డులు ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో కూడా సక్రమంగా నిర్వహించాలి అని డాక్టర్ అప్పయ్య ఆదేశించారు. ఆసుపత్రి సేవల నాణ్యత, పారదర్శకత, ప్రజా విశ్వాసం పెంపొందించేందుకు నిరంతర తనిఖీలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

# శాయంపేట పీహెచ్సీ మరమ్మతు పనులను పరిశీలించిన డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య





**శాయంపేట, నవంబర్ 7 (జై భీమ్ న్యూస్)**

శాయంపేట పట్టణ ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న మరమ్మతు పనులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల ఆరోగ్య కేంద్రం పైకప్పు నుండి నీటి లీకేజీ, పెచ్చులు ఊడిపోవడం, డ్రైనేజీ సమస్యలు మరియు ఇతర అత్యవసర మరమ్మతుల గురించి జిల్లా కలెక్టర్ గారికి విన్నవించగా, కలెక్టర్ గారు రూ.10 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. ఆ నిధులతో టీజీ ఎం.ఐ.డీసీ ద్వారా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మరమ్మతు పనులను పరిశీలించిన డాక్టర్ అప్పయ్య సంబంధిత కాంట్రాక్టర్‌కు తగిన సూచనలు చేస్తూ, పేషెంట్లకు సేవలు అందించే ఈ ఆసుపత్రిని మీ సొంత ఇంటిగా భావించి, అన్ని పనులను నాణ్యతతో చేయాలి" అని సూచించారు. అనంతరం పీహెచ్సీ లో అందుతున్న సేవలపై రికార్డులను పరిశీలించి, వైద్యాధికారి డాక్టర్ మౌనికకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## కాజీపేటలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో నలుగురికి జైలు శిక్ష

**కాజీపేట, నవంబర్ 7 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, అదనపు డీసీపీ (ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్) రాయల ప్రభాకర్ రావు సూచనలతో, ఏసీపీ వరంగల్ ట్రాఫిక్ టి. సత్యనారాయణ పర్యవేక్షణలో కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో మొత్తం 20 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. అందులో నలుగురు వ్యక్తులు అనుమతించిన పరిమితిని మించి మద్యం సేవించినట్లు గుర్తించారు. తదనంతరం వారిని గౌరవ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్. ఫాతిమా చిన్నప్ప ఎదుట హాజరు పరిచారు. విచారణ అనంతరం నలుగురికి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కుంబోజు రంజిత్ కుమార్, బానోత్ రమేష్, చెప్పర ఆదినారాయణ, తోటకూరి రాజులను హుజురాబాద్ సబ్ జైలుకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయని కాజీపేట ట్రాఫిక్ సీఐ పి. వెంకన్న తెలిపారు.

## వందేమాతరం గీతం మన ఐక్యతను, దేశభక్తిని ప్రతిబింబిస్తుంది

కే.యూ వీసీ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి




**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో నిర్వహించిన "సామూహిక వందేమాతరం గీత ఆలాపన" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు, పరిశోధకులు, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, ఎన్‌సీసీ కేడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.."జాతీయ భావన పెంపొందించడంలో, బ్రిటిష్ దురహంకారానికి వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేయడంలో, దేశాన్ని జాగృతం చేయడంలో 'వందేమాతరం' గీతం కీలక పాత్ర పోషించింది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య రాజేందర్ కట్ల, స్టూడెంట్స్ అఫైర్స్ డీన్. ఆచార్య మామిడాల. ఇస్తారి, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు. అందరూ కోరస్‌గా "వందేమాతరం" గీతాన్ని ఆలపించగా, ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శిస్తూ దేశభక్తి సందేశాన్ని ప్రసారం చేశారు. అదేవిధంగా, విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని విభాగాలు, కళాశాలలు, కార్యాలయాల్లోనూ ఉద్యోగులు, విద్యార్థులు సామూహికంగా "వందేమాతరం" గీతాన్ని ఆలపించారు.

## ఇంటర్నేషనల్ ఇన్సెంటివ్ థీసీస్ రైటింగ్ వర్క్ షాప్, గోడపత్రికను ఆవిష్కరించిన కే.యు, వి.సి

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

తెలంగాణ రాష్ట్రంలోని, నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రి ఎస్.కె.వి.టి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వారం రోజుల కార్యశాల "ఇంటర్నేషనల్ ఇంటెన్సివ్ థీసిస్ రైటింగ్ వర్క్‌షాప్" కు సంబంధించిన గోడపత్రికను కాకతీయ విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, కార్యశాల కన్వీనర్ ఆచార్య ఎం. నవీన్ తెలిపారు, ఆసక్తి గల అభ్యర్థులు నవంబర్ 16 నుండి నవంబర్ 30 వరకు ప్రతిరోజు రెండు సెషన్లలో, సాయంత్రం 5.30 నుండి 7.00 గంటల వరకు, 7.00 నుండి 8.30 గంటల వరకు,ఆన్‌లైన్ వేదిక ద్వారా ఈ వర్క్‌షాప్‌లో పాల్గొనవచ్చని తెలిపారు. అభ్యర్థులు గా విద్యావేత్తలు, పరిశోధక విద్యార్థులు, యు.జి. మరియు పి.జి. విద్యార్థులు రూ. 650/- చెల్లించి "ఎడూ మెంటు 'యూ "' ప్లాట్‌ఫామ్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా ఆచార్య నవీన్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ ఆర్. మేఘనా రావు, పాలక మండలి సభ్యులు డాక్టర్ బి. రమ, డాక్టర్ సుదర్శన్, డాక్టర్ చిర్రా రాజు, అలాగే కాలేజీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ డీన్ ఆచార్య పి. వరలక్ష్మి పాల్గొన్నారు. కార్యశాల రిసోర్స్ పర్సన్స్ గా హైదరాబాద్ మహేంద్ర యూనివర్సిటీ నుండి ఆచార్య పి. రవి కుమార్, గుజరాత్ నిర్మా యూనివర్సిటీ నుండి డాక్టర్ రత్న రావు, వరంగల్ ఎస్.ఆర్. యూనివర్సిటీ నుండి డాక్టర్ రాజ్ కుమార్ సముద్రాల, డాక్టర్ శంకర్ చంద్రు, గుల్బర్గా ఖాజా బందానవాజ్ యూనివర్సిటీ నుండి డాక్టర్ తబస్సుం నహీద్ సుల్తానా, భోపాల్ ఎస్.ఆర్.కే. యూనివర్సిటీ నుండి డాక్టర్ ఎ. గ్రీని, హైదరాబాద్ జె.ఎన్.టి.యూ నుండి డాక్టర్ ఎ. సురేందర్, ఢిల్లీ యూనివర్సిటీ రామ్ లాల్ ఆనంద్ కాలేజీ నుండి డాక్టర్ శిఖా మక్కర్, గుంటూరు కే.ఎల్. యూనివర్సిటీ నుండి ఆచార్య షరా గ్రేస్ కోవూరు పాల్గొంటారని ఆచార్య నవీన్ తెలిపారు.



## కాజీపేట రైల్వే పోలీస్ స్టేషన్‌లో వందేమాతరం జాతీయ గీతం ఆలాపన







**కాజీపేట, నవంబర్ 7 (జై భీమ్ న్యూస్)**

వందేమాతరం జాతీయ గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, గౌరవ రైల్వే ఎస్పీ చందనా దీప్తి ఐపీఎస్ ఆదేశాల మేరకు, శుక్రవారం కాజీపేట రైల్వే పోలీస్ స్టేషన్‌లో వందేమాతరం జాతీయ గీతం ఆలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వి. నరేష్ కుమార్, ఇన్స్పెక్టర్ ఆఫ్ రైల్వే పోలీస్, ఎం. అభినవ్, ఎస్ఐ (రైల్వే పోలీస్), మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. సిబ్బంది సమిష్టిగా వందేమాతరం జాతీయ గీతాన్ని ఆలపించి, దేశభక్తి జ్యోతిని మరింత వెలిగించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వి. నరేష్ కుమార్ మాట్లాడుతూ ు వందేమాతరం కేవలం ఒక గీతం కాదు, అది మన దేశ ఆత్మను ప్రతిబింబించే శక్తివంతమైన సంకేతం. ఈ గీతం ప్రతి భారతీయునిలో దేశభక్తి, ఐక్యత, త్యాగ భావనను మేల్కొలుపుతుంది" అన్నారు. అదేవిధంగా ఎస్ఐ ఎం. అభినవ్ మాట్లాడుతూ ు ఈ గీతం 150 సంవత్సరాల చరిత్ర కలిగినది. మన స్వాతంత్ర్య సమరయోధులు వందేమాతరాన్ని నినదిస్తూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారు. ఈ రోజు మనం వారి త్యాగాన్ని స్మరించుకోవడం గర్వకారణం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు సిబ్బంది జాతీయ పతాకానికి వందనం చేసి, వందేమాతరం నినాదాలతో దేశభక్తిని వ్యక్తం చేశారు. కాజీపేట రైల్వే పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఈ కార్యక్రమం ద్వారా సిబ్బంది మధ్య దేశభక్తి భావనను ప్రేరేపించడంతో పాటు, ప్రజలకు జాతీయ గీతం పట్ల గౌరవం, మమకారం పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా జాతీయ గీతం ప్రతిధ్వనులతో స్టేషన్ పరిసరాలు దేశభక్తి వాతావరణంతో నిండిపోయాయి.

## ఉద్యోగాల కోసం సైబర్ ఉచ్చులో పడ్డ నిరుద్యోగులు

న్యూఢిల్లీ,నవంబర్7(జై భీమ్ న్యూస్): ఉద్యోగాల పేరిట మోసపోయి, మయన్మార్, థాయ్‌లాండ్ సరిహద్దులో సైబర్ నేర కేంద్రంలో చిక్కుకున్న పలువురు బాధితులు దిల్లీ చేరుకున్నారు. కేంద్రప్రభుత్వం తీసుకున్న చొరవతో వీరు బంధవిముక్తులు అయ్యారు. ఉద్యోగాల పేరుతో మోసపోయి వీరు సైబర్ నేరగాళ్ల వలలో చిక్కున్నారు. ఇందులో ఏపీకి చెందిన 11 మంది, తెలంగాణకు చెందిన మరో 11 మంది ఏపీ, తెలంగాణ భవన్‌లకు చేరుకున్నారు. అక్కడి అధికారులు నేటి మధ్యాహ్నం లోగా బాధితులను స్వస్థలాలకు చేర్చనున్నారు. సైబర్ నేరాల్లో చిక్కుకున్న పలువురు భారతీయులను ప్రత్యేక వైమానిక దళ విమానంలో విదేశాంగశాఖ అధికారులు దిల్లీకి తీసుకొచ్చారు. ఐటీబీపీ కేంద్రంలో అన్ని రకాల పత్రాలను పరిశీలించి, సంబంధిత రాష్ట్రాల యంత్రాంగంతో సంప్రదించిన తర్వాత తెలుగు రాష్ట్రాల అధికారులకు అప్పగించారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలను చూసి మోసపోయి, నకిలీ ఉద్యోగాల మోజులో పడకుండా జాగ్రత్తపడాలని సూచించారు. స్వదేశంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.

## కే.యూ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన కేయూ విసి ఆచార్య.ప్రతాప్ రెడ్డి





**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

కాకతీయ విశ్వవిద్యాలయంలో వివిధ అభివృద్ధి పనుల కోసం వైస్ చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తో కలిసి శంకుస్థాపనలు నిర్వహించారు. దూర విద్య కేంద్ర ప్రాంగణంలో మొదటి అంతస్తులో ఏర్పాటు చేయనున్న దూర విద్య కేంద్ర పరిపాలన భవన నిర్మాణానికి రూ. 2.00 కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో సంచాలకులు ఆచార్య బి. సురేష్ లాల్, అలాగే పరిక్షల విభాగంలో రూ. 1.67 కోట్ల అంచనా వ్యయంతో స్టోర్ భవన నిర్మాణానికి పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల సమక్షంలో శంకుస్థాపనలు జరిగింది. విశ్వవిద్యాలయ అభివృద్ధి అధికారి ఆచార్య ఎన్. వాసుదేవ రెడ్డి తెలిపారు, ఈ నిర్మాణాలు విశ్వవిద్యాలయ అభివృద్ధికి కీలకంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులు డాక్టర్ బి. రమ, డాక్టర్ ఎన్. సుదర్శన్, డాక్టర్ చిర్రా రాజు, ఆచార్య మల్లం నవీన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పోచారంలో పార్కు స్థలాన్ని కాపాడిన హైడ్రా

**మేడ్చల్,నవంబర్7(జై భీమ్ న్యూస్):**

కబ్జారాయుళ్ల నుంచి పార్క్ స్థలాన్ని హైడ్రా స్వాధీనం చేసుకుంది. మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధి చౌదరిగూడలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానిక శ్రీనివాస కాలనీలో 400 గజాల పార్కు స్థలాన్ని కబ్జాదారుల నుంచి హైడ్రా అధికారులు రక్షించారు. లే అవుట్ చేసిన సమయంలో ఈ స్థలాన్ని పార్కు కోసం కేటాయించారు. దాన్ని అభివృద్ధి చేయకపోవడంతో కొందరు తప్పుడు పత్రాలతో కబ్జా చేశారు. కాలనీవాసులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా వారి నుంచి స్పందన రాలేదు. దీంతో హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు అధికారులు విచారణ చేపట్టారు. కబ్జాకు గురయినట్లు తేలడంతో శుక్రవారం అధికారులు పార్కులో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి, చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేశారు. హైడ్రా చర్యల పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి - కలెక్టర్ స్నేహ శబరీష్

**హన్మకొండ, నవంబర్ 7 (జై భీమ్ న్యూస్)**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు మరింత వేగవంతంగా కొనసాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులు ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై గృహనిర్మాణ, డీఆర్డీఏ, మెప్మా, ఎంపీడీవో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంకా ఇండ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులు వారం రోజుల్లోగా పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి అని సూచించారు. ఇప్పటికే 295 ఇళ్లు స్లాబ్ లెవెల్ వరకు చేరాయని, వీటిని పదిరోజుల్లో పూర్తిచేయేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్, స్వచ్ఛ భారత్ మిషన్ వంటి కేంద్ర పథకాలతో ఇందిరమ్మ లబ్ధిదారులను అనుసంధానం చేయాలని ఆమె సూచించారు. ఇంకా అర్హులైన లబ్ధిదారులు మిగిలి ఉంటే వారిని గుర్తించి ఇండ్లు మంజూరు చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ప్రాంతాల్లో తక్కువ స్థలాలున్న లబ్ధిదారులకు కూడా ఇందిరమ్మ ఇండ్ల ప్రయోజనం అందేలా చూడాలని సూచించారు. లబ్ధిదారులకు రూ.1 లక్ష లోపు రుణాలు అందించి




నిర్మాణ పనులు ప్రారంభించేలా సహకరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా, 2బీహెచ్‌కే ఇండ్లకు లబ్ధిదారుల ఎంపికను వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆమె పేర్కొన్నారు. పైలట్ గ్రామాల్లో ఇండ్ల నిర్మాణాల పురోగతిని ప్రతిరోజు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ మేన శ్రీను, గృహనిర్మాణ శాఖ పీడీ హరికృష్ణ, మెప్మా పీడీ జోనా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డివిజన్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ, హౌసింగ్ డీఈలు రవీందర్, సిద్ధార్థ నాయక్, ఎంపీడీవోలు విజయ్ కుమార్, బాబు, సుమన వాణి, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## కుంకుమ, చందనం వెనుక ఉన్న వైద్య-ఆధ్యాత్మిక శాస్త్రం

**జయంతి విజయ్ కుమార్, వేద పండితులు**

**హైద్రాబాద్, నవంబర్ 7 (జై భీమ్ న్యూస్)**



భారతీయ సంస్కృతిలో తలపై కుంకుమ లేదా చందనం పెట్టుకోవడం ఒక సాంప్రదాయ ఆచారం మాత్రమే కాదు, దానికి వెనుక ఉన్న వైద్యపరమైన మరియు ఆధ్యాత్మిక శాస్త్రం ఎంతో లోతైనదని నిపుణులు చెబుతున్నారు. రెండు కనుబొమ్మల మధ్యనున్న స్థానం "ఆజ్ఞ చక్రం" లేదా "థర్డ్ ఐ చక్రం"గా పిలుస్తారు. ఇది మన శరీరంలోని ఆరు ప్రధాన ఎనర్జీ సెంటర్లలో ఒకటి. పిట్యూటరీ గ్రంథి సమీపంలో ఉండే ఈ ప్రాంతంలో చందనం లేదా కుంకుమ రాయడం వలన మెదడు చల్లబడటమే కాక, మానసిక ఒత్తిడి తగ్గి ప్రశాంతత లభిస్తుందని వైద్య నిపుణులు తెలిపారు. ఆజ్ఞ చక్రాన్ని స్పృశించడం ద్వారా ఆల్ఫా బ్రెయిన్ వేవ్స్ పెరిగి ఏకాగ్రత, ధ్యాన స్థితి మెరుగవుతుందని వారు వివరించారు. కుంకుమలో ఉండే పసుపు, కేశర పదార్థాలు నాడులను ఉత్తేజపరచి సానుకూల శక్తిని ప్రేరేపిస్తాయని వెల్లడించారు. పూజలు, ధ్యాన సమయంలో చందనం లేదా కుంకుమ అద్దడం వలన మనసు స్థిరంగా ఉండి, ఆధ్యాత్మిక ప్రశాంతత పొందవచ్చని వేద పండితులు జయంతి విజయ్ కుమార్ శర్మ పేర్కొన్నారు. అదేవిధంగా, కుంకుమలో ఉన్న యాంటీ-బ్యాక్టీరియల్ గుణాలు నుదిటిపై చర్మానికి రక్షణ, చల్లదనం కలిగిస్తాయని వైద్యులు సూచించారు. ఈ విధంగా ప్రాచీన భారతీయ ఆచారాలు కేవలం భక్తి పరమైనవే కాక, శాస్త్రీయ ఆధారాలతో కూడిన ఆరోగ్య పరిరక్షణ, ఆధ్యాత్మిక అభివృద్ధికి దోహదపడే సంప్రదాయాలుగా కొనసాగుతున్నాయని నిపుణులు అభిప్రాయపడ్డారు.

## ఇంటింటికి అంబేద్కర్ ప్రచారాన్ని అమలు చేయడానికి నాయకుల నియామకం - మహేష్ గోర్నాల్కర్

**బీదర్ (కర్ణాటక), జిల్లా జై భీమ్ న్యూస్ :**



అంతటా బుద్ధ సామాజిక, విద్యా మరియు సాంస్కృతిక ట్రస్ట్ బీదర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ ప్రతి భారతీయ పౌరుడి సమగ్ర అభివృద్ధికి వారి కృషి మరియు సామాజిక, మత, సాంస్కృతిక, విద్యా మరియు రాజకీయ అభివృద్ధికి వారు చేసిన ప్రయత్నాల గురించి ఓబిసిలు మరియు మైనారిటీలలో, అలాగే అన్ని కులాలు మరియు మతాల మహిళలు, కార్మికులు, విద్యార్థులు, రైతులు మరియు జ్ఞానోదయం పొందిన భారతదేశంలోని అన్ని రంగాలలో అవగాహన మరియు కల్పించడానికి, బీదర్ జిల్లా అంతటా ఇంటింటికి అంబేద్కర్ ప్రచారాన్ని ప్రారంభించడం జరిగింది. జిల్లా అంతటా ఈ ప్రచారాన్ని అమలు చేయడానికి జిల్లా స్థాయి నాయకులను నియమించారు. గౌరవాధ్యక్షుడిగా మారుతీ బౌద్ధే, అధ్యక్షుడిగా డాక్టర్ కాశీనాథ్ చెల్వ, శివశరణప్ప హుగ్గీ పాటిల్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాబు టైగర్, ఉపాధ్యక్షులుగా ఓంప్రకాష్ రొట్టె, జగదీశ్వర్ బిరాదార్, గాలిబ్ హష్మీ, ఖలీలమియ్య గుత్తేదార్ వినయకుమార్ మాలగే, ప్రధాన కార్యదర్శిగా వినోద్ రత్నాకర్ కార్యదర్శులుగా కంటెప్ప పూజారి, రాజ్‌కుమార్ వాఘమారే, సంతోష్ పడసాలె, రమేష్ గౌడ సాగర్ జాయింట్ సెక్రటరీగా శ్రీధర్ సోమనోర్, ధర్మానంద షిండే, రాజ్‌కుమార్ ప్రసాదే, లోకేష్ కాంబ్లే, సిద్ధార్థ్ నటేకర్, దీపక్ దొడ్డి కోశాధికారి దశరథ గురువు సలహాదారులుగా శ్రీకాంత్ స్వామి, బాబూరావు హెున్నా, విఠలదాస్ ప్యాగే, రాజ్‌కుమార్ మూలభారతి, రాజప్ప గున్నల్లికర్, రాజ్‌కుమార్ బ్యానర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు - ప్రకాష్ రావణ్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు - రాజేశ్వరి మోరే, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షురాలు హర్షిత దండేకర్, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు సూర్యకాంత్ బాడిగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు: పునీతా గైక్వాడ్, ఇందుమతి సాగర్, సంగీతా కాంబ్లే, అరుణ్ పటేల్, అమర్ అల్లాపూర్, ప్రకాష్ నాగర్కట్టి, రమేష్ మాలే, గౌతం సీఎం, రవి కోటర్, శరణు ఫూలే, కృష్ణ భూతాలే, అవినాష్ మందకనల్లి, రాజశేఖర్ కుంచె, గౌత్‌మ గుప్తాల్, గౌత్‌మ గుప్తాల్, ఎన్. మనే మోతె అంబేద్కర్ అభియాన్ సమన్వయకర్త నియమించినట్లు బుద్ధ లైట్ ట్రస్ట్ అధ్యక్షుడు మహేష్ గోర్నాల్కర్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

## రాయచోటి అభివృద్ధిపై చర్చిద్దాం రండి

**కడప,నవంబరు7(జై భీమ్ న్యూస్) :**

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పై వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇష్టానుసారం ఆరోపణలు చేయడం, ప్రజల్లో ద్వేషాలు రేపేలా మాట్లాడడం సరైంది కాదని ఆయన మండిపడ్డారు. రాయచోటి అభివృద్ధి గురించి చర్చించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. మీరు అధికారులతో కలిసి రండి. నేను ఒక్కడినే వస్తా.. గత ఐదు సంవత్సరాల్లో ఏం చేశానో చూపిస్తా, అని సవాల్ విసిరారు.. తాను రేపటి తరాల కోసం పనిచేస్తానని, తొడలు కొట్టడం, మీసాలు తిప్పడం కాదు ? అభివృద్ధి చేయడం ముఖ్యం అని వ్యాఖ్యానించారు. ఇక, కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అవుతుందని, ఈ కాలంలో మంత్రి రాంప్రసాద్ ఏం అభివృద్ధి చేశారో ప్రజల ముందు చెప్పాలని డిమాండ్ చేశారు గడికోట.. నిండు శాసనసభలో రాయచోటి గురించి ఆదోని ఎమ్మెల్యే అవమానకరంగా మాట్లాడినప్పుడు మీరు మౌనం ఎందుకు వహించారు? ఆ రోజే ఛాలెంజ్ చేయాల్సింది అని సూచించారు.. ప్రస్తుత కేబినెట్‌లో క్యాబినెట్‌లోనే జిల్లాను విభజించే యత్నాలు జరుగుతున్నాయని, దానిని ఆపేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు. తొడలు కొడతాం, మీసాలు తిప్పుతాం అంటూ బెదిరించడం వల్ల ఎవరూ భయపడరు. అభివృద్ధి గురించి మాట్లాడటానికి దమ్ము అవసరం లేదు అని గడికోట శ్రీకాంత్ రెడ్డి హితవు చెప్పారు.. చివరగా ఆయన మంత్రి రాంప్రసాద్‌ను సవాల్ చేస్తూ అన్నారు.. రాయచోటి అభివృద్ధిపై చర్చకు రెడీ.. నేను వస్తా? మీరు రండి.. అభివృద్ధి పై చర్చిద్దాం అని ఛాలెంజ్ చేశారు.

## జూబ్లీహిల్స్‌లో అధికార దుర్వినయోగం

**కేంద్ర ఎన్నికల సంఘానికి బిఆర్ఎస్ ఫిర్యాదు**

**న్యూఢిల్లీ,నవంబరు7(జై భీమ్ న్యూస్) :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ సహచరులు కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ ఎంపీ కె.ఆర్.సురేష్ రెడ్డి విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ.. అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. అధికార పార్టీకి అనుకూలంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని.. ఈ నేపథ్యంలో కేంద్ర బలగాల ఆధ్వర్యంలో ఈ ఉపఎన్నికను నిర్వహించాలని ఈసీని కోరినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ఉన్నతాధికారులతో బీఆర్ఎస్ ఎంపీలు కె.ఆర్.సురేష్ రెడ్డి, దామోదర్ రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు వ్యవహరిస్తున్న తీరును వారికి వివరించి.. ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకర్లతో ఎంపీ కె.ఆర్.సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారని.. దాంతో అక్కడ మహిళా అధికారులను నియమించాలని సీఈసీని కోరినట్లు తెలిపారు. అలా కాకుంటే దొంగ ఓట్లు వేసే అవకాశం ఉందని ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాగంటి గోపీనాథ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యమైంది. నవంబర్ 11వ తేదీన ఈ ఉప ఎన్నిక జరగనుంది. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు.. తమ తమ అభ్యర్థులను రంగంలోకి దింపాయి. ఈ ఉప ఎన్నికల్లో గెలుపు కోసం ఆయా పార్టీలు పక్కా వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నాయి. ఆ క్రమంలో అధికార పార్టీ హామీల వర్షం కురిపిస్తోంది. ఇక ప్రతిపక్షలు బీఆర్ఎస్, బీజేపీలు.. అధికార పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయలేదంటూ విమర్శలు గుప్పిస్తున్నాయి. దీంతో ఈ మూడు పార్టీలు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నాయి. అయితే అధికార కాంగ్రెస్ పార్టీ ఈ ఉపఎన్నికల్లో గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకోసం మంత్రులు, అగ్రనేతలను ఈ నియోజకవర్గంలోని డివిజన్లకు ఇన్‌ఛార్జ్‌లుగా నియమించి.. గెలుపు కోసం కృషి చేయాలని పార్టీ అధిష్ఠానం ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

## నేటినుంచి తెరుచుకోనున్న కాలేజీలు

**ఫీజు రియంబర్స్‌మెంట్‌పై కుదరిరన సయోధ్య**

**భట్టితో సమాఖ్యప్రతినిధుల చర్చలు**

**వెంటనే బంద్ విరమిస్తున్నట్లు ప్రకటన**

హైదరాబాద్,నవంబర్7(జై భీమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై నెలకొన్న సంక్షోభానికి తెరపడింది. ఉపముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్కతో ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల యాజమాన్యాలు శుక్రవారం జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. ప్రభుత్వ హామీతో సంతృప్తి చెందిన యాజమాన్యాలు తమ సమ్మెను విరమించుకునేందుకు అంగీకరించాయి. దీంతో వేలాది మంది విద్యార్థులకు ఊరట లభించింది. అంగీకారం కుదరడంతో రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు శనివారం తిరిగి తెరుచుకోనున్నాయి. శుక్రవారం సాయంత్రం కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సమావేశమై, తమకు ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ రూపంలో సుమారు రూ. 1500 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని ప్రస్తావించారు. వారి విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న భట్టి విక్రమార్క, ప్రభుత్వం తరఫున కీలక హామీలతో సమస్యను సత్వరం పరిష్కరించారు. తమ ప్రభుత్వం ఇప్పటికే రూ. 600 కోట్లు విడుదల చేసిందని తెలియజేశారు. అంతేకాకుండా, తక్షణమే మరో రూ. 600 కోట్లు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. మిగిలిన రూ. 300 కోట్లను కూడా త్వరలోనే విడుదల చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ విధంగా, యాజమాన్యాలు కోరిన పూర్తి బకాయిలను చెల్లించ డానికి ప్రభుత్వం మార్గం సుగమం చేసింది. ఈ క ÷-రమంలో ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో చర్చల అనంతరం బంద్ విరమిస్తున్నట్టు ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్, ఫార్మసీ తదితర వృత్తి విద్యా కళాశాలలతో పాటు డిగ్రీ, పీజీ కళాశాలలను ఈనెల 3వ తేదీ నుంచి బంద్ కారణంగా మూతబడ్డాయి. ప్రభుత్వంతో కాలేజీల యాజమాన్యాలు జరిపిన చర్చలు సఫలం కావడంతో కళాశాలలు యథావిధిగా తెరుచుకోనున్నాయి. ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఛైర్మన్ రమేష్ బాబు, పలువురు ఉన్నతాధికారులు చర్చల్లో పాల్గొన్నారు. బకాయిల చెల్లింపుతో ప్రస్తుత సమస్య పరిష్కారమైనప్పటికీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల విషయంలో భవిష్యత్తులో ఇలాంటి ఆటంకాలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికను సిద్ధం చేస్తోంది. దీనిలో భాగంగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంపై సమగ్రంగా అధ్యయనం చేసి, సకాలంలో పారదర్శకంగా చెల్లింపులు జరిగేలా కొత్త మార్గదర్శకాలను సూచించడానికి త్వరలోనే ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం శాశ్వత పరిష్కారాన్ని అమలు చేయనుంది.

## మానవతావాది ఏసీపీ ప్రశాంత్ రెడ్డి

**తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి అనిల్ కాందారి ప్రశంస**




**వరంగల్, నవంబర్ 7 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి అనిల్ కాందారి వరంగల్ నగర ఏసీపీ ప్రశాంత్ రెడ్డిని ప్రశంసించారు. పోలీసు శాఖలో ప్రజలతో మమకారంగా మెలిగి, చట్టాన్ని సమానంగా అమలు చేస్తూ, శాంతిభద్రతలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఏసీపీ ప్రశాంత్ రెడ్డి కృషి ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. అనిల్ కాందారి మాట్లాడుతూ %-% ప్రజా సేవలో నిజాయితీగా, నిబద్ధతతో పనిచేస్తున్న అధికారులను గుర్తించడం సమాజ బాధ్యత. ప్రశాంత్ రెడ్డి పోలీసు వ్యవస్థలో మానవతా విలువలను ప్రతిబింబిస్తున్నారు" అని అన్నారు. ఈ సందర్భంగా మానవ హక్కుల సంఘ ప్రతినిధులు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విద్యాసాగర్ కాందారి, తెలంగాణ రజక హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబమూర్తి తంగెళ్లపల్లి, ఆశాయిల్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ఉద్యమం

**12న అన్ని నియోజకవర్గాల్లో ర్యాలీలు**

**ఈ ఉద్యమాన్ని అంతా కలసి విజయం చేయాలి**

**పార్టీ నేతలకు సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపు**

**విజయవాడ,నవంబరు7(జై భీమ్ న్యూస్) :**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ఉద్యమం ప్రారంభించాం.. ప్రభుత్వం దిగివచ్చే వరకూ పోరాటం ఆగదు అని వైసీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.. పార్టీ కీలక నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సమావేశంలో రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించిన పోస్టర్‌ల ఆవిష్కరణ, కోటి సంతకాలు, రచ్చబండ కార్యక్రమాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని తెలిపారు.. ఈ నెల 12న నియోజకవర్గాల్లో జరిగే ర్యాలీలకు అన్ని పార్టీలను, ప్రజా సంస్థలను కలుపుకుని పాల్గొనాలని సూచించారు. పార్టీ కమిటీలు, డేటా డిజిటలైజేషన్‌పై ప్రతి ఒక్కరూ సీరియస్‌గా దృష్టిపెట్టాలి. పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని ఆయన సూచించారు. ప్రభుత్వం దిగివచ్చే వరకూ పోరాటం ఆగదు.. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే నాటికి అంతా పకడ్బందీగా సిద్ధం కావాలి అని.. పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జ్‌లకు పిలుపునిచ్చారు సజ్జల రామకృష్ణా రెడ్డి.. అంతేకాక, ప్రజలకు మరింత చేరువయ్యేలా గొంతెత్తి నినదించాలి. ప్రతి ఒక్కరూ మొక్కుబడిగా కాకుండా చిత్తశుద్ధితో పనిచేయాలి అని సూచించారు సజ్జల రామకృష్ణారెడ్డి.. కాగా, రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను పీపీపీ మోడ్‌లో అభివృద్ధి చేస్తామని కూటమి ప్రభుత్వం చెబుతుండగా.. పీపీపీ అంటే.. ఇది పూర్తిగా ప్రైవేట్ వ్యక్తులకు మెడికల్ కాలేజీలను అప్పగించడమే అని వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు.. మెడికల్ కాలేజీలపై ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE


# పవన్ కళ్యాణ్‌తో 'బ్రో 2'



### పవన్ కళ్యాణ్ గ్రీన్ సిగ్నలే తరువాయి

పవన్ కళ్యాణ్, సాయి దుర్గ తేజ్ నటించిన 'బ్రో' సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయం సాధించలేదు. అయినప్పటికీ, దర్శకుడు సముద్రఖని 'బ్రో 2' తీయడానికి సిద్ధంగా ఉన్నానని, పవన్ కళ్యాణ్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే సినిమా పట్టాలెక్కుతుందని ప్రకటించారు. ఈ వార్త పవన్ అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. 'ఓజీ 2' వంటి భారీ ప్రాజెక్టులున్న నేపథ్యంలో 'బ్రో 2' అవసరమా అని చర్చలు మొదలయ్యాయి.పవన్ కళ్యాణ్, సాయి దుర్గ తేజ్ కాంబినేషన్‌లో వచ్చిన ఫాంటసీ కామెడీ సినిమా 'బ్రో'. ఇది మామా అల్లుళ్లు కలిసి నటించిన ఫస్ట్ మూవీ. 'వినోదయ సితం' అనే తమిళ సినిమాకి ఇది రీమేక్. మాతృకను డైరెక్ట్ చేసిన సముద్రఖని.. కొన్ని మార్పుల చేర్పులతో తెలుగులో తెరకెక్కించారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ దీనికి స్క్రీన్ ప్లే అందించారు. 2023 జులై నెలాఖరున రిలీజైన ఈ సినిమా.. బాక్సాఫీస్ దగ్గర నిరాశ పరిచింది. పవర్ స్టార్ అభిమానులకు కూడా ఈ సినిమా నచ్చలేదు. అందుకే కలెక్షన్స్ రాలేదు. అయితే అలాంటి చిత్రానికి సీక్వెల్ చేయడానికి స్క్రిప్ట్ రెడీ అయింది.అవును.. మీరు విన్నది నిజమే. 'బ్రో 2' సినిమా చేయడానికి డైరెక్టర్ కమ్ యాక్టర్ సముద్రఖని సిద్ధంగా ఉన్నారు. తమిళంలో తీస్తారో లేదో తెలియదు కానీ.. తెలుగులో మాత్రం పవన్ కళ్యాణ్ తోనే ఈ సీక్వెల్ తీయాలని ఫిక్స్ అయిపోయారు. దీనికి కథ కూడా సిద్ధంగానే ఉంది. పవన్ ఎప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇస్తే, అప్పుడు సినిమాని పట్టాలెక్కించాలని చూస్తున్నారు. ఈ విషయాన్ని సముద్రఖని స్వయంగా మీడియా ముఖంగా వెల్లడించారు. 'బ్రో' మూవీకి సీక్వెల్ ఉంటుందని కన్ఫామ్ చేశారు. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే, సముద్రఖని, రానా దగ్గుబాటి ప్రధాన పాత్రలు పోషించిన 'కాంత' సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ప్రమోషన్స్‌లో భాగంగా గురువారం హైదరాబాద్ లో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. దీనికి దుల్కర్, రానా, భాగ్యశ్రీ లతో పాటు సముద్రఖని కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'బ్రో 2' మూవీ ప్రస్తావన వచ్చింది. దీనిపై సముద్రఖని స్పందిస్తూ.. ''బ్రో 2' స్క్రిప్టు రెడీగా ఉంది. అన్నగారు సిగ్నల్ ఇస్తే టేకాఫ్ అవుతుంది" అని అన్నారు.బ్రో 2' సినిమా స్క్రిప్ట్ రెడీ అని సముద్రఖని ప్రకటించడంతో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అంతా ఒక్కసారిగా సర్‌ప్రైజ్ అయ్యారు. ఒకింత షాక్ అయ్యారని చెప్పాలి. ఎందుకంటే ఇది వారు ఊహించని అప్డేట్. 'బ్రో' కమర్షియల్ గా పెద్దగా వర్కౌట్ కాలేదన్నది ఓపెన్ సీక్రెట్. ఏదో పవర్ స్టార్ ఇమేజ్, స్టార్ డమ్ కారణంగా మంచి ఓపెనింగ్స్ వచ్చాయి. కానీ కంటెంట్ పరంగా చూసుకుంటే మాత్రం సాధారణ ప్రేక్షకులతో పాటుగా అభిమానులని కూడా అంతగా మెప్పించలేకపోయింది. అసలు ఆల్రెడీ ఓటీటీలో తెలుగులో అందుబాటులో ఉన్న ఈ రీమేక్ సినిమా పవన్ చేయడంపై అప్పట్లోనే చాలామంది ఫ్యాన్స్ పెదవి విరిచారు. పవన్ కళ్యాణ్ ఈ మధ్యనే 'ఓజీ' సినిమాతో తన కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్నారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' మూవీ రిలీజుకు రెడీ అవుతోంది. సుజీత్ డైరెక్షన్ లో ఓజీకి ప్రీక్వెల్, సీక్వెల్ ఉంటాయని ఇప్పటికే ప్రకటించారు. ఓజీ యూనివర్స్ కోసం వెయిటింగ్ అని పవన్ స్వయంగా చెప్పారు. ఇలాంటి క్రేజీ ప్రాజెక్ట్స్ కోసం అభిమానులు ఎదురు చూస్తుంటే, మధ్యలో 'బ్రో 2' లాంటి సినిమా అవసరమా? అని సోషల్ మీడియాలో అప్పుడే డిస్కషన్ మొదలైంది. సముద్రఖని 'బ్రో'కి సీక్వెల్ కాకుండా, ఏదైనా వేరే ఇతర కథతో సినిమా ప్లాన్ చేస్తే బాగుంటుందని ఫ్యాన్స్ సూచిస్తున్నారు. అయినా ఫస్ట్ పార్ట్ ఆశించిన సక్సెస్ సాధించినప్పుడు, దానికి పార్ట్-2 తీయడమేంటో అంటూ పలువురు సెటైర్లు వేస్తున్నారు.

# అనసూయ త్రీసమ్ రొమాంటిక్ సాంగ్!?



ఒక్కసారిగా అనసూయ మళ్ళీ హాట్ టాపిక్ అయింది. అందుకు ప్రధాన కారణం ఓ వీడియో సాంగ్. ప్రభుదేవా, రాయ్ లక్ష్మీ, అనసూయ భరద్వాజ్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'వోల్ఫ్' మళ్లీ వార్తల్లో నిలిచింది. 2023 ఆగస్టులో టీజర్‌ను విడుదల చేసిన ఈ చిత్ర బృందం, ఇన్నాళ్ల విరామం తర్వాత తాజాగా ఓ కొత్త అప్డేట్ ఇచ్చింది. తాజాగా విడుదలైన "సాసా సాసా" అనే తమిళ లిరికల్ వీడియో సాంగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.ఈ పాటలో ప్రభుదేవా తన సొగసైన డ్యాన్స్ మూవ్స్‌తో ఆకట్టుకుంటూ కనిపిస్తారు. ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న హీరో జీవితంలో ముగ్గురు అందమైన యువతులు ఒక్కొక్కరిగా ప్రవేశించడం, వారంతా చాటుగా మొబైల్‌లో వీడియోలు తీయడం, హీరోను ఆటపట్టించడం వంటి రొమాంటిక్ సన్నివేశాల మధ్య ఈ పాట సాగుతుంది. మెలోడీకి తోడు స్టైలిష్ విజువల్స్, ప్రభుదేవా ఎనర్జిటిక్ డ్యాన్స్ ఫ్యాన్స్‌కి స్పెషల్ ట్రీట్‌గా మారాయి. ఇప్పటికే ఈ త్రీసమ్ రొమాంటిక్ సాంగ్ యువతలో విపరీతంగా వైరల్ అవుతోంది. ప్రెజెంటేషన్‌లో ఉన్న క్లాస్ టచ్, సంగీతంలో ఉన్న మోడర్న్ బీట్‌లు ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. అయితే అనసూయ భరద్వాజ్ ఇలాంటి సాంగ్‌లో నటించడం కొంతమందిని ఆశ్చర్యపరిచింది. ఆమె ఓ తాంత్రికురాలి పాత్రలో కనిపించబోతున్నారని, ఆ రోల్ హర్రర్%-%రోమాన్స్ మిక్స్‌గా ఉంటుందని సమాచారం. అయినా, నెటిజన్లు "ఇలాంటి పాత్రలో అనసూయ ఎందుకు నటించింది?" అంటూ సోషల్ మీడియాలో విభిన్న కామెంట్లు చేస్తున్నారు. కొంతమంది ఆమెపై వ్యంగ్యంగా ట్వీట్లు చేస్తుండగా, మరికొందరు మాత్రం ఆమె కొత్త ప్రయోగాన్ని మెచ్చుకుంటున్నారు. ఏదేమైనా, "సాసా సాసా" పాటతో ఈ సినిమా మీద మళ్లీ చర్చ మొదలైంది.వినూ వెంకటేష్ దర్శకత్వంలో రూపొందిన 'వోల్ఫ్' చిత్రం ప్రభుదేవా కెరీర్‌లో 60వ సినిమాగా నిలవబోతోంది. సందేశ్ నాగరాజు, సందేశ్ ఎన్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం త్వరలోనే తమిళంతో పాటు తెలుగు మరియు ఇతర భాషల్లో విడుదల కానుంది.

# ఏకే 64లో లారెన్స్, విజయ్ సేతుపతి?



తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్ నటిస్తున్న తాజా యాక్షన్ చిత్రం 'ఏకే 64' గురించి మరో కీలక అప్డేట్ బయటకు వచ్చింది. ఆదిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో రూపొందుతున్నఈ పాన్ ఇండియా భారీ ప్రాజెక్ట్ కోసం గణనీయమైన బడ్జెట్‌ను కేటాయించినట్టు తెలిసింది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో అజిత్‌తో పాటు మరో ఇద్దరు స్టార్ హీరోలు కూడా కీలక పాత్రల్లో నటించబోతున్నారు.వారు విజయ్ సేతుపతి,రాఘవ లారెన్స్. అయితే వీరిద్దరూ ప్రతినాయకులుగా నటిస్తున్నారా? లేక అజిత్‌కు అండగా నిలిచే శక్తివంతమైన పాత్రల్లో వస్తారా?అన్నది చిత్రయూనిట్ ఇంకా వెల్లడించలేదు. కానీ ఇండస్ట్రీ వర్గాల మాటల ప్రకారం, వీరి రోల్స్ మల్టీ-డైమెన్షనల్‌గా ఉండనున్నాయని,కేవలం ప్రతినాయక పాత్రలుగా మాత్రమే కాకుండా కథలో ప్రధాన మలుపులకు కారణమవుతారని సమాచారం. ఇటీవల 'వాలిమై', 'వీర్‌మా', 'తునివు', 'గుడ్ బ్యాడ్ అగ్లీ' వంటి సినిమాలతో వరుస హిట్లు అందుకున్న అజిత్ ఈసారి మరింత స్టైలిష్, మాస్, అలాగే ఎమోషన్ కలగలిపిన పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాను ఎంచుకున్నారని తెలుస్తోంది. జనవరిలో ఈ సినిమా సంబంధించిన పూర్తి వివరాలను అధికారికంగా ప్రకటిస్తామని అజిత్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ సినిమాకి దేశంలోనే అగ్రశ్రేణి టెక్నీషియన్లు, యాక్షన్ మాస్టర్లు, డీఓపీ లు కలిసి పనిచేస్తున్నట్టు సమాచారం. అలాగే ఈ ప్రాజెక్ట్ కోసం అజిత్ తన కెరీర్‌లోనే అత్యధిక పారితోషికం తీసుకుంటున్నారని కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇక రాఘవ లారెన్స్ ప్రస్తుతం 'కాంచన 4' షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. పూజా హెగ్డే, నోరా ఫతేహి కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే పాజిటివ్ టాక్‌ను సంపాదించుకుంది. మరోవైపు విజయ్ సేతుపతి బాలీవుడ్, కోలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీలలో వరుస సినిమాలతో శరవేగంగా దూసుకెళ్తున్నారు. 'ఏకే 64' లో అజిత్, విజయ్ సేతుపతి, రాఘవ లారెన్స్ ఒకే తెరపై కనిపిస్తే.. అది కేవలం కోలీవుడ్‌కే కాదు, పాన్ ఇండియా స్థాయిలోనే అత్యంత భారీ, క్రేజీ కాంబినేషన్ గా నిలుస్తుందని సినీ విశ్లేషకుల అభిప్రాయం.

# తారక్ లో మార్పు సినిమా కోసమేనా?

గతకొన్ని రోజులుగా టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ అభిమానులు సోషల్ మీడియాలో చర్చల్లో మునిగిపోయారు. దానికి ప్రధాన కారణం ఆయన కొత్త లుక్! ఇటీవల తారక్ హాజరైన కొన్ని ఈవెంట్లలో ఆయన లుక్స్ వైరల్ అయ్యాయి. అందులో ఆయన చాలా సన్నగా కనిపించారు. దీనిని చూసి ఫ్యాన్స్? ఆశ్చర్యపోతూనే కొంత ఆందోళన కూడా వ్యక్తం చేశారు. చాలామంది సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో "ఎందుకు తారక్ ఇంత లీన్‌గా కనిపిస్తున్నారు?" "ఈ మార్పు సినిమా కోసమేనా?" అంటూ కామెంట్లు చేస్తున్నారు.ప్రస్తుతం తారక్ ప్రశాంత్?నీల్?తో ఓ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా కోసం లుక్ మార్చుకుంటున్నారు. ఇందులో తారక్ లుక్‌పై ప్రశాంత్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. తాజాగా అదిరే అప్డేట్ ఇచ్చారు. తారక్ లుక్?ను దగ్గరుండి డిజైన్ చేయించుకుంటున్నారు. దీనికి సంబంధించిన ఓ ఫొటోను సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. ఇందులో ప్రశాంత్ పర్యవేక్షనలో డిజైనర్ తారక్ లుక్?ను ట్రిమ్ చేస్తున్నారు. అలాగే త్వరలోనే ఇంకో షెడ్యూల్ షురూ కానున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ ఈ సినిమాలో మునుపెన్నడూ చూడని కొత్త పాత్రలో కనిపించనున్నారని సమాచారం. అతని స్టైలింగ్, బాడీ ట్రాన్స్‌ఫార్మేషన్ ఈ సినిమాకే పరిమితమని టీమ్ చెబుతోంది. అభిమానులు కూడా ఇప్పుడు ఈ కొత్త లుక్ వెనక దాగి ఉన్న సర్‌ప్రైజ్ ఏమిటో తెలుసుకోవాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# క్లైమాక్స్ సినిమాకి గుండెకాయ

యూనిక్ కాన్సెప్ట్‌లు చేస్తాడని విష్ణు విశాల్‌కి పేరుంది. రాక్షసన్, ఎఫ్.ఐ.ఆర్., మట్టికుస్తీ సినిమాలు ఆయనకు మంచి పేరు తీసుకొచ్చాయి. తన సినిమాలను తెలుగు ప్రేక్షకులకు కూడా చేరవేయడానికి ఎప్పుడూ చొరవ చూపిస్తుంటారు. ఇప్పుడు ఆయన నుంచి ఆర్యన్ సినిమా రాబోతోంది. ఇది ఒక థ్రిల్లర్. సెల్వ రాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి వంటి స్టార్ కాస్ట్ ఇందులో ఉన్నారు. గత వారం ఈ సినిమా రిలీజ్ కావాల్సింది. అయితే మాస్ జాతర, బాహుబలి ఎపిక్ రావడంతో వాయిదా వేశారు. కానీ ఈ సినిమా తమిళంలో ఇప్పటికే విడుదలైంది. సినిమాకు మిశ్రమ స్పందన వచ్చింది. ముఖ్యంగా క్లైమాక్స్ విషయంలో తమిళ ప్రేక్షకులు పెదవి విరిచారు. ఈ సినిమాకి రెండు క్లైమాక్స్‌లు షూట్ చేశారట. పబ్లిక్ టాక్‌ను బట్టి ఇప్పుడు మార్పులు చేశారు. తెలుగు వెర్షన్‌లో క్లైమాక్స్‌ని మార్చేశారు. కొత్త క్లైమాక్స్‌తో సినిమా విడుదల కానుంది. అలాగే తమిళ క్రిటిక్స్ చెప్పిన కొన్ని సూచనలను పాటిస్తూ ఎడిటింగ్‌లో కూడా మార్పులు చేశారు. క్లైమాక్స్ సినిమాకి గుండెకాయ. సినిమా ఎలా ఉన్నా, క్లైమాక్స్ బావుంటే ఆడియన్స్ పాజిటివ్ ఫీలింగ్‌తో బయటకు వస్తారు. మరి ఈ క్లైమాక్స్ మార్పు తెలుగు వెర్షన్‌కి ఎంత మేలు చేస్తుందో చూడాలి.